# జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 08, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -07 - మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లా వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


ఉగ్రదాడి గురించి మోదీకి 3 రోజుల ముందే తెలుసు..

## అందుకే కశ్మీర్ పర్యటన రద్దు చేసుకున్నారు

●ఇంటెలిజెన్స్ నివేదిక అందినప్పుడు చర్యలు ఎందుకు తీసుకోలేదన్న ఖర్గే



●ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన బీజేపీ

●ఖర్గేని ఆధునిక మీర్ జాఫర్ గా అభివర్ణించిన కేశవన్

## ఉగ్రవాదంపై పోరాడండి..

మీ వెనక మేం ఉంటాం: భారత్ కు అమెరికా హామీ



వీలైనంత సాయం అందిస్తామని ప్రకటించిన అమెరికా స్పీకర్

2లో

ఉగ్రదాడిలో మరణించిన నేవీ అధికారి

## కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్ గాంధీ

ఏప్రిల్ 22న పహల్గామ్ లో ఉగ్రదాడి



నేవీ లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ మృతి

హర్యానాలో వినయ్ నర్వాల్ ఇంటికి వెళ్లిన రాహుల్ గాంధీ

# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్

# భారీ యూనిట్..

## మే 8న మంత్రి లోకేశ్ భూమిపూజ

●రూ.5001 కోట్లతో ఎల్జీ ప్లాంట్... 2000 ఉద్యోగాలు

●ఆరేళ్లలో దశలవారీగా యూనిట్ నిర్మాణం, రూ.839 కోట్లతో 5 అనుబంధ పరిశ్రమలు

●ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తి



అమరావతి: రాష్ట్రంలో పారిశ్రామికా భివృద్ధి, యువతకు ఉపాధి కల్పన దిశగా మరో కీలక ముందడుగు పడనుంది. అంతర్జాతీయ గృహోపకరణాల తయారీ దిగ్గజం ఎల్జీ ఎలక్ట్రానిక్స్, తిరుపతి సమీపంలోని శ్రీసిటీలో భారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ నూతన ప్లాంట్‌కు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మే 8న భూమిపూజ చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాబోయే ఆరేళ్లలో వివిధ దశల్లో మొత్తం రూ.5,001 కోట్ల పెట్టుబడి పెట్టాలని, తద్వారా సుమారు 2,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు కల్పించాలని ఎల్జీ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఎల్జీ సంస్థ శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్‌లో ప్రధానంగా ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండీషనర్లతో పాటు ఇతర అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తి చేయనుంది. అంతేకాకుండా, ఉత్పత్తులకు అవసరమైన కంప్రెసర్, మోటార్ కంప్రెసర్, హీట్ ఎక్స్ఛేంజర్ వంటి కీలక విడిభాగాలను కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే తయారుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రధాన యూనిట్‌తో పాటు, రూ.839 కోట్ల వ్యయంతో మరో ఐదు అనుబంధ యూనిట్లను కూడా మిగతా..2లో



2లో

## ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వ చర్చలు సఫలం

●ఉద్యోగుల సమస్యలపై అధికారుల కమిటీ ఏర్పాటు

●సమ్మెను వాయిదా మాత్రమే వేస్తున్నాం

●సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్ లో సమ్మె చేయక తప్పదు

దేవాదాయ శాఖలో ఉద్యోగాల భర్తీకి

## సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

● డిప్యూటీ కమిషనర్ సహా గ్రేడ్ 1, గ్రేడ్ 3 ఈవో పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలి

● మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు సైతం అంగీకారం

●23 ప్రధాన ఆలయాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి

అమరావతి: దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాల భర్తీకి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. డిప్యూటీ కమిషనర్ సహా గ్రేడ్ 1, గ్రేడ్ 3 ఈవో పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఇక, మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు మిగతా..2లో






2లో

## మెగా డీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు చేయండి..

●జూన్ 6న ప్రారంభం కానున్న మెగా డీఎస్సీ పరీక్షలకు ఖచ్చితమైన ఏర్పాట్లు చేయాలి

●టీసీఎస్ అయాన్ కేంద్రాలు, పరీక్షా కేంద్రాలలో కంప్యూటర్లు, మౌలిక సదుపాయాలు పూర్తిగా పనిచేసేలా చూసుకోవాలి

●పరీక్ష కోసం ఏర్పాటు చేసిన అభ్యర్థుల మద్దతు కాల్ సెంటర్లలో సాంకేతిక సమస్యలను నివారించాలి

## ఓబుళాపురం మైనింగ్ కేసు.. కోర్టు తీర్పుపై సబితా ఇంద్రారెడ్డి స్పందన

●ఓబుళాపురం మైనింగ్ కేసులో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి సీబీఐ కోర్టులో విముక్తి

●నిర్దోషిగా తేలడంతో సబిత హర్షం, న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు

●నాటి సంఘటనలు, ఎదుర్కొన్న అవమానాలు గుర్తుచేసుకున్న సబిత



●అపవాదులు వచ్చినా అండగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

●తప్పు చేయకున్నా కేసులో ఇరికించారని ఆవేదన, చివరకు న్యాయం జరిగిందని వ్యాఖ్య

హైదరాబాద్: రాజకీయంగా పెను సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కేసులో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఊరట లభించింది. ఈ కేసులో ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తూ మిగతా..2లో



2లో

## దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి

## ఉండవల్లి శ్రీదేవి

- చంద్రబాబు, పవన్ కృషితో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమన్న శ్రీదేవి

- అమరావతి 2.0 కింద 17 కీలక ప్రాజెక్టు సాకారమవుతున్నాయని వెల్లడి

భారత్-పాక్ ఉద్రిక్తతలు..

# మోదీతో అజిత్ డోభాల్ భేటీ

●అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనే దానిపై పౌరుల్ని సమాయత్తం చేసేందుకు మే 7న (బుధవారం) మాక్‌డ్రిల్



ఇంటర్నెట్‌డెస్క్: పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. ఆ దాడికి భారత్ బదులిచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో మంగళవారం మరో కీలక సమావేశం జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ తో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ భేటీ అయ్యారు. ప్రస్తుత భద్రతా పరిస్థితిపై చర్చించారు. వీరిద్దరి మధ్య భేటీ జరగడం 48 గంటల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఇదిలాఉంటే.. కేంద్ర హోంశాఖ కూడా కీలక సమావేశం నిర్వహించింది. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనే దానిపై పౌరుల్ని సమాయత్తం చేసేందుకు మే 7న (బుధవారం) మాక్‌డ్రిల్ అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు నిన్న కేంద్రహోం శాఖ ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మిగతా..2లో



## 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా?..

మంత్రి సీతక్క ఫైర్..

● సీఎం రేవంత్ రెడ్డి పై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారు

2లో

●గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది

# సోలార్ విద్యుత్

# మాకు కుదించకండి..

● కేంద్రమంత్రి ప్రహ్లాద జోషితో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బేటీ

●మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా రాష్ట్రం పెట్టుకుంది

●సోలార్ పవర్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా నూతన పాలసీ తీసుకురావడంతో దానిపై తెలంగాణ ప్రత్యేక దృష్టి





ఢిల్లీ : తెలంగాణలో వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పునరుత్పాదక ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలుచేస్తున్నది. ఇందులో భాగంగా నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ని కలిసి మూడు ముఖ్యమైన వినతిపత్రాలు అందజేశారు. దేశంలోనే అత్యంత వేగంగా పురోగమిస్తూ, అన్ని రంగాల్లో సత్తా చాటుతున్న తెలంగాణ రాష్ట్రానికి తగు రీతిలో కేంద్రం సహాయ, సహకారాలు అందించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర మంత్రిని కోరారు.

### కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్పించిన వినతుల వివరాలు

ముందే నిర్ణయించిన విధంగా పిఎం కుసుం కంపోనెంట్ ఎ కింద 500 కేడబ్ల్యూ నుండి 2 ఎండబ్ల్యూ ల సామర్థ్యం కలిగిన మొత్తం 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల మిగతా..2లో



2లో

## ఒక వ్యక్తిని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు

●తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదు..

●నాయకులు వెనుకబడేసిన ప్రాంతం

●స్వాతంత్ర్యానికి పూర్వమే ఈ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, టెలిఫోన్ సౌకర్యాలు ఉన్నాయి

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు వెల్లడి..

## జస్టిస్ విశ్వనాథన్‌కు అత్యధిక ఆస్తులు



2లో

సుప్రీంకోర్టు జడ్జీల ఆస్తుల వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడి

ఏప్రిల్ 1న ఫుల్ కోర్ట్ సమావేశంలో ఆస్తుల ప్రకటనపై నిర్ణయం

జస్టిస్ కేవీ విశ్వనాథన్‌కు అత్యధికంగా రూ.120 కోట్ల పెట్టుబడులు

ప్రస్తుత సీజేఐ, కాబోయే సీజేఐ ఆస్తుల వివరాలు కూడా వెల్లడి

## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ భారీ యూనిట్..

మొదటి పేజీ తరువాయి



మరో ఐదు అనుబంధ యూనిట్లను కూడా రానున్న ఆర్నెళ్లలో నెలకొల్పనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ లో ఎల్జీ కంపెనీ ప్రతినిధుల బృందంతో మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, రాయలసీమను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పరిశ్రమల ఏర్పాటుకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) వంటి అంశాలను వారికి వివరించారు. ప్రభుత్వ చొరవ, కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సానుకూలంగా స్పందించిన ఎల్జీ ఎలక్ట్రానిక్స్, శ్రీసిటీలో తమ యూనిట్‌ను స్థాపించేందుకు ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, రాయితీలను కేవలం ఐదు నెలల వ్యవధిలోనే మంజూరు చేయడం విశేషం. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచే లక్ష్యంతో ప్రభుత్వం పెట్టుబడుల ఆకర్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, గత 11 నెలల్లో వివిధ సంస్థలతో సుమారు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాల కల్పనకు సంబంధించిన అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్టీపీసీ, టాటా పవర్, రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ వంటి ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించాయి. ఇటీవల కృష్ణా జిల్లా మల్లవల్లిలో హిందూజా గ్రూప్ అశోక్ లేలాండ్ వాహన తయారీ యూనిట్ ఉత్పత్తిని ప్రారంభించగా, ప్రకాశం జిల్లా కనిగిరిలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్‌కు కూడా భూమిపూజ జరిగింది. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్థిక అభివృద్ధి మండలి (ఈడీబీ)ని బలోపేతం చేసినట్లు అధికారులు తెలిపారు. అమెరికా, దావోస్ వంటి అంతర్జాతీయ వేదికలపై పారిశ్రామికవేత్తలతో సమావేశమై, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించి, వారిని ఆహ్వానించడంలో మంత్రి లోకేశ్ క్రియాశీలక పాత్ర పోషించారు.

## భారత్-పాక్ ఉద్రిక్తతలు.. మోదీతో అజిత్ డోభాల్ భేటీ

మొదటి పేజీ తరువాయి



ఈ నేపథ్యంలోనే ఆ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారిని చేసినవారికి, ఘోర కుట్రలో భాగస్వాములైన వారికి కనీవినీ ఎరగని రీతిలో శిక్ష తప్పదని హెచ్చరించిన భారత ప్రధాని నరేంద్రమోదీ.. ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కనిపిస్తున్నారు. ఈ క్రమంలో నేడు నిర్వహించనున్న మాక్ డ్రిల్స్‌లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్‌సీసీ/ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను దీనిలో భాగస్వాముల్ని చేయనున్నారు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది.

259 లోకేషన్లలో సెక్యూరిటీ డ్రిల్..

జాతీయ స్థాయిలో రేపు జరుగనున్న మాక్ డ్రిల్‌ను 259 ప్రాంతాల్లో నిర్వహించనున్నారు. ఈ డ్రిల్స్‌కు సంబంధించి ఈ రోజు జరిగిన సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, సివిల్ డిఫెన్స్ చీఫ్స్ ఉన్నారు. 2010లో నోటిఫై చేసిన 244 సివిల్ డిఫెన్స్ డిస్ట్రిక్ట్‌లపైనా ప్రత్యేక దృష్టి సారించారు. రాజస్థాన్, పంజాబ్, జమ్మూకశ్మీర్, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లోని జిల్లాలే ప్రధానంగా అందులో ఉన్నాయి. 259 లొకేషన్లను మూడు కేటగిరీలుగా విభజించారు. కేటగిరీ-1లో 13, కేటగిరీ-2లో 201, కేటగిరీ-3లో 45 ప్రాంతాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి హైదరాబాద్, విశాఖపట్నాన్ని ఎంపిక చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ కఠిన చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. దీనిలోభాగంగా సింధూజలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ దేశంతో వాణిజ్యం, రాకపోకలను నిషేధించింది. గగనతలాన్ని మూసివేసింది. దీంతోపాటు త్రివిధ దళాలు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈ తరుణంలో మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికల్లో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతోంది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులపై నేడు ఐరాస భద్రతా మండలిలో ఒక క్లోజ్‌డోర్ సమావేశం జరిగింది. తన సభ్యత్వాన్ని అడ్డంపెట్టుకొని భారత్ వ్యతిరేక తీర్మానం చేయాలని తొలుత పాక్ భావించింది. కానీ, ఈ ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ఇస్లామాబాద్ బహిరంగ అణు బెదిరింపులపై చాలా సభ్యదేశాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఇటీవల ఆ దేశం క్షిపణి పరీక్షలు నిర్వహించడాన్ని ప్రశ్నించాయి.

## మెగా డీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు చేయండి..

అమరావతి: జూన్ 6న ప్రారంభం కానున్న మెగా డీఎస్సీ పరీక్షలకు ఖచ్చితమైన ఏర్పాట్లు చేయాలని విద్య- ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. అమలులో ఎటువంటి లోపాలు ఉండకూడదని, టీసీఎస్ అయాన్ కేంద్రాలు, పరీక్షా కేంద్రాలలో కంప్యూటర్లు, మౌలిక సదుపాయాలు పూర్తిగా పనిచేసేలా చూసుకోవాలని చెప్పారు. పరీక్ష కోసం ఏర్పాటు చేసిన అభ్యర్థుల మద్దతు కాల్ సెంటర్లలో సాంకేతిక సమస్యలను నివారించాలని కూడా అధికారులను ఆదేశించారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాలను సమీక్షిస్తూ, రాబోయే విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలను నిర్ధారించడానికి విద్యా పనితీరుపై దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వివాదాస్పద ప్రభుత్వ ఉత్తర్వు 117కు కొత్త ప్రత్యామ్నాయాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. నిరుద్యోగులకు, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 205 ప్రభుత్వ గ్రంథాలయాల ఆధునీకరణకు కూడా ఆయన ఆమోదం తెలిపారు. అదనంగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ల బదిలీలకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి
## ఉండవల్లి శ్రీదేవి



అమరావతి: ఏపీ రాజధాని అమరావతి దేశంలోనే అత్యుత్తమంగా రూపుదిద్దుకోనుందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ధీమా వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇవాళ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయని, ప్రపంచానికి ధీటైన రాజధాని నిర్మాణానికి ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ రూ.49 వేల కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేయడం, కేంద్ర ప్రభుత్వం అమరావతి పునఃనిర్మాణానికి సంపూర్ణ మద్దతు ప్రకటించడం రాష్ట్ర అభివృద్ధికి శుభపరిణామమని శ్రీదేవి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసికట్టుగా ఈ పనులు పూర్తి చేయాలని ప్రధాని సూచించారని గుర్తుచేశారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి కూడా అమరావతి నిర్మాణంలో కీలకమని ప్రశంసించారు. గత వైసీపీ ప్రభుత్వంపై శ్రీదేవి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "జగన్మోహన్ రెడ్డి తన పాలనలో అమరావతిని ధ్వంసం చేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. 'మాట తప్పను, మడమ తిప్పను' అని చెప్పి అమరావతి విషయంలో మాట మార్చారు" అని ఆరోపించారు. మద్యం కుంభకోణాలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని, రుషికొండపై అనవసర వ్యయం చేశారని ధ్వజమెత్తారు. దళిత రాజధానిగా రూపుదిద్దుకోవాల్సిన అమరావతిని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. "అమరావతి 2.0 కింద 17 కీలక ప్రాజెక్టులకు నిధులు మంజూరయ్యాయి. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తిచేయడంతో పాటు, నూతన ఐకానిక్ భవనాలను నిర్మిస్తాం" అని శ్రీదేవి వివరించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలు, హ్యాపీనెస్ట్ వంటి ప్రాజెక్టులు రూపుదిద్దుకోనున్నాయని తెలిపారు. అమరావతిలో అందుబాటులో ఉన్న రెండు లక్షల కోట్ల విలువైన మిగులు భూమి ద్వారా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి పునర్నిర్మాణం వేగంగా జరుగుతుందని, రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పయనిస్తుందని శ్రీదేవి విశ్వాసం వ్యక్తం చేశారు. "చంద్రబాబు రాత్రింబవళ్లు రాజధాని కోసం శ్రమిస్తున్నారు. బహుశ ఆయన పడుకునేది రోజుకి 4 గంటలు మాత్రమే. ఈ వయసులో కూడా ఆయన ఎంతో కష్టపడుతున్నారు. అందరూ అలా కష్టపడలేరు. ఆయన ఒక విజనరీ లీడర్. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు అమరావతి రాజధాని నిర్మాణానికి అందరూ కలసి మెలసి భుజం భుజం కలిపి ముందుకెళ్లాలి. సౌత్ ఇండియాలో బెస్ట్ క్యాపిటల్ గా మారాలి. అమరావతి మహిళా రైతుల కృషి కూడా మరువలేనిది. వైసీపీ హయాంలో ప్రజలకు చెందాల్సిన వాటి గురించి ప్రజా ప్రతినిధిగా వెళ్లి అడిగితే విలువ లేకుండా పోయేది. కాని నేడు ఆ పరిస్థితులు లేవు. అడిగకముందే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయి" అని ఉండవల్లి శ్రీదేవి తెలిపారు.

# సోలార్ విద్యుత్ మాకు కుదించకండి..

మొదటి పేజీ తరువాయి



మొత్తం 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన కోసం విజ్ఞప్తి

ఎంఎన్ఆర్ఈ ముందే నిర్ణయించినట్లుగా పిఎం కుసుం కంపోనెంట్ ఎ కింద 500 కేడబ్ల్యూ నుండి 2 ఎండబ్ల్యూ ల సామర్థ్యం కలిగిన మొత్తం 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి విన్నవించారు. ఎంఎన్ఆర్ఈ ఈఓఐ పీరియడ్ ప్రకారం పునః సమీక్ష అనంతరం కేటాయింపులను 4000 మెగావాట్ల నుండి 1000 మెగావాట్లకు తగ్గించి ఇవ్వాలని సమాచారం అందిందని అలా తగ్గించి ఇస్తే రాష్ట్రం నిర్ధారించుకున్న లక్ష్యాల పై తీవ్ర ప్రభావం పడే పరిస్థితులున్నందున కేంద్రం ఆచుతూచి వ్యవహరించాలని కోరారు. పునరుత్పాదక ఇందన రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ఫలితాలను దృష్టిలో వుంచుకుని కేటాయింపులు చేయాలని డిప్యూటీ సీఎం కేంద్రమంత్రిని కోరారు.

పిఎం కుసుం కంపోనెంట్ (బి) కింద ఒక లక్ష సౌర పంపు సెట్ల కేటాయింపుల కోసం వినతి

రాష్ట్రంలోని వ్యవసాయరంగానికి సాగునీటి కల్పనకు శాశ్వత పరిష్కారంగా సౌర పంప్‌సెట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్రం భావిస్తున్నదనీ ఈ నేపథ్యంలో పిఎం కుసుం కంపోనెంట్ బి కింద 1 లక్ష సౌర పంపు సెట్లను స్థాపించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ ను TSREDCO ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. రాష్ట్ర వాటా నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. గిరిజనుల సాగు భూముల్లో విద్యుత్ లైన్ల స్థాపనకు అటవీ చట్టాలు ఆటంకంగా వున్నందున ఈ దిశగా కేంద్రం సహృదయంతో సహకరించాలని ఉప ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు.

3. పిఎం కుసుం కంపోనెంట్ సి కింద 2 లక్షల పంపు సెట్ల కేటాయింపు కోసం వినతి

పిఎం కుసుం కంపోనెంట్ సి కింద తెలంగాణ రాష్ట్రానికి 2 లక్షల పంపు సెట్లన కేటాయించాలని ఉప ముఖ్యమంత్ర భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో 28 వ్యవసాయరంగ సాగునీటి అవసరాల కోసం లక్షల పంపు సెట్లు వినియోగంలో వున్నందున సాంప్రదాయ విద్యుత్ రంగం పై భారాన్ని నివారించేందుకు గాను వీటి అవసరాన్ని కేంద్రమంత్రికి వివరించారు. వ్యవసాయరంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ వార్షిక పురోగతి రేటును సాధించడంతో పాటు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో రైస్ బౌల్ ఆఫ్ ఇండియా గా అవతరించిన విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. రైతు భరోసా వంటి ఎన్నో ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను అమలు చేస్తూ, వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా నిబద్ధతతో పనిచేస్తున్న రాష్ట్రానికి కేంద్ర సహకారం తోడైతే మరిన్ని అద్భుతాలు చేసేందుకు వీలవుతుందని వివరించారు.

## ఓబులాపురం మైనింగ్ కేసు.. కోర్టు తీర్పుపై సబితా ఇంద్రారెడ్డి స్పందన

మొదటి పేజీ తరువాయి



ఈ కేసులో ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తూ సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పు పట్ల సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని, చివరకు న్యాయమే గెలిచిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోర్టు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, "పన్నెండున్నరేళ్ల క్రితం ఈ కేసు విషయంలో కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కాను. ఎలాంటి తప్పు చేయకపోయినా నన్ను ఈ కేసులో చేర్చడం తీవ్రంగా బాధించింది. అయితే, న్యాయవ్యవస్థ ద్వారా నాకు తప్పక న్యాయం జరుగుతుందని మొదటి నుంచి నమ్మాను. ఈ రోజు ఆ నమ్మకమే నిజమైంది" అని సబితా ఇంద్రారెడ్డి ఉద్వేగంగా తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా తాను ఎదుర్కొన్న మానసిక వేదనను ఆమె గుర్తుచేసుకున్నారు. "ఇన్నేళ్లుగా నేను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను. ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలిగా చిత్రీకరించారు. జైలుకు వెళతానని దుష్ప్రచారం చేశారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా గాయపరిచాయి. అయినప్పటికీ, నా జిల్లా ప్రజలు, ముఖ్యంగా నా నియోజకవర్గ ప్రజలు నాపై సంపూర్ణ విశ్వాసం ఉంచి నా వెన్నంటే నిలిచారు. ఎవరెన్ని రకాలుగా మాట్లాడినా వాటిని నమ్మకుండా నాకు మద్దతుగా నిలిచి నన్ను గెలిపిస్తూ వచ్చారు. ఈ కష్టకాలంలో నాతో పాటు ఉండి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆమె పేర్కొన్నారు. న్యాయవ్యవస్థకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా?.. మంత్రి సీతక్క ఫైర్..

హైదరాబాద్: మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. తాజాగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పికొట్టారు. సీఎం రేవంత్ రెడ్డి పై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాహకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తుందన్నారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని మండిపడ్డారు. ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్ ది అని మంత్రి సీతక్క ఆరోపించారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరని అడిగారు. ఎందరో ఉద్యమకారులను అవమాన పరిచి బయటకు పంపిన చరిత్ర తమదని బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు గుప్పించారు. అప్పులు, అమ్మకాలు తప్ప మీరు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. మీరు చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారని.. మీ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని తెలిపారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు వెల్లడి.. జస్టిస్ విశ్వనాథన్‌కు అత్యధిక ఆస్తులు

ఢిల్లీ: సుప్రీంకోర్టులో పారదర్శకతను పెంపొందించే దిశగా కీలక నిర్ణయం అమల్లోకి వచ్చింది. సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను తప్పనిసరిగా ప్రకటించాలని ఏప్రిల్ 1న జరిగిన ఫుల్ కోర్ట్ సమావేశంలో స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయం మేరకు పలువురు న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో జరిగిన అగ్నిప్రమాదం నేపథ్యంలో నగదు బయటపడిన ఘటన తర్వాత, న్యాయవ్యవస్థలో జవాబుదారీతనంపై చర్చ పెరిగిన క్రమంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ఈ నిబంధన ఐచ్ఛికంగా ఉండగా, తాజా నిర్ణయంతో న్యాయమూర్తులు తప్పనిసరిగా తమ ఆస్తుల వివరాలను వెల్లడించాల్సి వస్తోంది. సుప్రీంకోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులు ఉండగా, సోమవారం అర్ధరాత్రి నాటికి 21 మంది న్యాయమూర్తుల ఆస్తుల వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన వారు కూడా త్వరలో తమ వివరాలను అప్‌లోడ్ చేసే అవకాశం ఉంది. ఇప్పటివరకు వెల్లడైన వివరాల ప్రకారం, సుదీర్ఘకాలం న్యాయవాదిగా పనిచేసి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ కేవీ విశ్వనాథన్ ఆస్తుల విలువ మిగతా వారికంటే గణనీయంగా ఎక్కువగా ఉంది. ఆయన దాదాపు రూ. 120 కోట్ల విలువైన పెట్టుబడులు కలిగి ఉన్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, గత పదేళ్ల కాలంలో రూ. 91 కోట్లకు పైగా ఆదాయపు పన్ను చెల్లించినట్లు తన డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా తన ఆస్తుల వివరాలను కూడా వెల్లడించారు. ఆయనకు బ్యాంకు ఖాతాలో రూ. 55.75 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) ఖాతాలో రూ. 1.06 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే, సౌత్ ఢిల్లీలో ఒక టూ-బెడ్‌రూమ్ డీడీఏ ఫ్లాట్‌తో పాటు, కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో ఒక ఫోర్-బెడ్‌రూమ్ ఫ్లాట్, కుమార్తెతో కలిసి కొనుగోలు చేసిన మరో ఫోర్-బెడ్‌రూమ్ ఫ్లాట్‌లో 50 శాతం వాటా ఉన్నట్లు పేర్కొన్నారు. త్వరలో సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బీఆర్ గవాయ్ తన బ్యాంకు ఖాతాలో రూ. 19.63 లక్షలు, పీపీఎఫ్ ఖాతాలో రూ. 6.59 లక్షలు ఉన్నాయని తెలిపారు. మహారాష్ట్రలోని అమరావతి, నాగ్‌పూర్‌లలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు, ముంబై, ఢిల్లీలలో నివాస అపార్ట్‌మెంట్లు కూడా ఉన్నాయని జస్టిస్ గవాయ్ తన డిక్లరేషన్‌లో వెల్లడించారు.

## దేవాదాయ శాఖలో ఉద్యోగాల భర్తీకి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్

మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు సైతం అంగీకారం లభించింది. కొత్తగా 16 ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం అమలు చేస్తున్నారు. దీంతో 23 ప్రధాన ఆలయాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి అని సీఎం సూచించారు. అయితే, ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలి అని సూచించారు. దేవాలయ భూముల్లో శాఖాహార హొటళ్లకు మాత్రమే అనుమతి ఇవ్వాలని తెలిపారు. దేవాదాయ శాఖపై సమీక్షలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

### ఉగ్రదాడి గురించి మోదీకి 3 రోజుల ముందే తెలుసు..
## అందుకే కశ్మీర్ పర్యటన రద్దు చేసుకున్నారు

ఢిల్లీ: భారత ప్రధాని మోదీపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి గురించి మోదీకి మూడు రోజుల ముందే సమాచారం అందిందని ఆయన తెలిపారు. ఈ నిఘా నివేదిక కారణంగానే ప్రధాని తన కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. జార్ఖండ్‌లోని రాంచీలో జరిగిన 'సంవిధాన్ బచావో ర్యాలీ'లో ఖర్గే ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. "నిఘా వైఫల్యం జరిగిందని ప్రభుత్వం అంగీకరించింది, దాన్ని పరిష్కరిస్తామని కూడా చెప్పింది. ఒకవేళ వారికి ముందే ఈ విషయం తెలిస్తే, ఎందుకు తగిన చర్యలు తీసుకోలేదు? పహల్గామ్ దాడికి మూడు రోజుల ముందే ప్రధాని మోదీకి ఇంటెలిజెన్స్ నివేదిక అందిందని, అందుకే ఆయన తన కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని నేను వార్తాపత్రికల్లో చదివాను. ఇంటెలిజెన్స్ నివేదిక అందినప్పుడు భద్రతాబలగాలను ఎందుకు అలర్ట్ చేయలేదు?" అని ఖర్గే ప్రశ్నించారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో ఖర్గే చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మల్లికార్జున ఖర్గే చేసిన ఆరోపణలపై బీజేపీ నేత సీఆర్ కేశవన్ తీవ్రంగా స్పందించారు. ఖర్గే వ్యాఖ్యలను ఆధునిక మీర్ జాఫర్ చేసిన ద్రోహపూరిత ప్రకటనలుగా ఆయన అభివర్ణించారు. ప్రధానమంత్రిపై ఆయన చేసినవి విషపూరితమైన, నిరాధారమైన ఆరోపణలని, ఇవి తీవ్రంగా ఖండించదగినవని, క్షమించరానివని కేశవన్ అన్నారు. ఖర్గే తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఈయన పోతే చెప్పులు ఎత్తుకుపోయేవాడిలా చూస్తున్నారట: రేవంత్ పై బండి సంజయ్ సెటైర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రానికి అప్పు పుట్టడం లేదని, బ్యాంకులు తమను దొంగల్లా చూస్తున్నాయంటూ సీఎం చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా పచ్చి అబద్ధాలు చెప్పడం సరికాదని హితవు పలికారు. ఎల్లారెడ్డిపేటలో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్... రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఢిల్లీ వెళితే ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్లు ఇవ్వలేదనడాన్ని ఆయన తోసిపుచ్చారు. ఈయన అప్పు కోసం వెళితే చెప్పులు ఎత్తుకెళ్లేవాడిలా చూస్తున్నారట... అది బహుశా కాంగ్రెస్ సంస్కృతేమోనని ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యాఖ్యలతో సీఎం రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతున్నారని విమర్శించారు. ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ధైర్యం చెప్పాల్సిన ముఖ్యమంత్రే స్వయంగా రాష్ట్రం దివాళా తీసిందంటూ వారిలో భయాందోళనలు రేకెత్తించడం ఏమిటని సంజయ్ ప్రశ్నించారు. కుటుంబ పెద్దే ఇలా నిస్సహాయత వ్యక్తం చేస్తే పరిస్థితి ఏంటని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నడపలేమనే స్థితికి వచ్చిందని, చేతులెత్తేసిందని ఆయన ఆరోపించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసినట్లుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని అన్నారు. రాష్ట్రంపై రూ. 7 లక్షల కోట్ల అప్పు ఉందని ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీకి తెలుసని బండి సంజయ్ గుర్తుచేశారు. అప్పుల విషయం తెలిసి కూడా ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల ద్వారా పరోక్షంగా అంగీకరించారని సంజయ్ వ్యాఖ్యానించారు. వృద్ధులకు రూ. 4 వేల పింఛన్, మహిళలకు నెలకు రూ. 2,500, తులం బంగారం, నిరుద్యోగులకు రూ. 4 వేల భృతి, విద్యార్థులకు రూ. 5 లక్షల భరోసా వంటి హామీలన్నీ ఉత్తమాటలేనని ఇప్పుడు తేలిపోయిందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని చేతబట్టి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. ఈ హామీల అమలు విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు వెంటనే సమాధానం చెప్పి తీరాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కథ 'ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్' అన్నట్లుగా ఉందని, సీఎం వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని బండి సంజయ్ హెచ్చరించారు.

## ఉగ్రదాడిలో మరణించిన నేవీ అధికారి కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్ గాంధీ

ఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన నేవీ లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పరామర్శించారు. హర్యానాలోని నర్వాల్ నివాసానికి వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారిని ఓదార్చారు. తాము అండగా ఉంటామని తెలిపారు. హర్యానాకు చెందిన వినయ్ నర్వాల్, హిమాన్షిల వివాహం ఏప్రిల్ 16న ఘనంగా జరిగింది. అనంతరం ఏప్రిల్ 19న బంధుమిత్రుల కోసం విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన జీవితాన్ని ఆరంభించిన ఈ జంట, మధుర జ్ఞాపకాల కోసం తొలుత యూరప్ వెళ్లాలని భావించినప్పటికీ, వీసా సమస్యల కారణంగా తమ ప్రయాణాన్ని జమ్మూకశ్మీర్‌కు మార్చుకున్నారు. అయితే, హనీమూన్‌కు వెళ్లిన కొద్ది రోజులకే ఉగ్రదాడి రూపంలో విధి వెక్కిరించింది. ఈ దాడిలో వినయ్ నర్వాల్ తీవ్రంగా గాయపడి మరణించడంతో, హిమాన్షి జీవితంలో పెను విషాదం అలుముకుంది. వివాహమైన వారం రోజులు కూడా గడవకముందే, కళ్లెదుటే తన భర్త ప్రాణాలు కోల్పోవడాన్ని చూసిన ఆమె తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. భర్త అంత్యక్రియల సమయంలో సైనిక లాంఛనాలతో సెల్యూట్ చేస్తూ ఆమె కన్నీరుమున్నీరైన దృశ్యాలు అందరినీ కదిలించాయి.

## ఉగ్రవాదంపై పోరాడండి..

ఢిల్లీ: ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ దేశం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ స్పష్టం చేశారు. భారత్ తమకు అత్యంత కీలకమైన భాగస్వామి అని ఆయన అభివర్ణించారు. సోమవారం క్యాపిటల్ హిల్‌లో జరిగిన కాంగ్రెషనల్ బ్రీఫింగ్‌లో జాన్సన్ ఈ వ్యాఖ్యలు చేశారు. సీమాంతర ఉగ్రవాదంతో దశాబ్దాలుగా సతమతమవుతున్న భారత్‌కు ఏం సందేశం ఇస్తారన్న ప్రశ్నకు మైక్ జాన్సన్ స్పందిస్తూ.. "భారత్‌లో జరుగుతున్న పరిణామాలపై మాకు పూర్తి సానుభూతి ఉంది. మిత్రదేశాలకు అండగా నిలవాలని మేము కోరుకుంటున్నాం. భారత్ మాకు చాలా ముఖ్యమైన భాగస్వామి. ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు సఫలీకృతం అవుతాయని ఆశిస్తున్నాను" అని తెలిపారు. "ఉగ్రవాదంపై పోరులో భారత్ కు అమెరికా చేయగలిగినదంతా చేస్తుంది" అని ఆయన అన్నారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగినప్పుడు (ఏప్రిల్ 22) కూడా అమెరికా నేతలు మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌లతో మాట్లాడి సంఘీభావం తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో సహకారం అందిస్తామని, దాడికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు పూర్తి మద్దతు ఇస్తామని వారు హామీ ఇచ్చారు. ఉద్రిక్తతలు తగ్గించుకొని, శాంతిని కాపాడేందుకు పాకిస్థాన్‌తో కలిసి పనిచేయాలని కూడా రూబియో సూచించినట్లు అప్పటి స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి తెలిపారు.

## ఒక వ్యక్తిని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు

హైదరాబాద్: తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. నాయకులు వెనుకబడేసిన ప్రాంతమని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఈ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, టెలిఫోన్ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దన్నారు. ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో ఈటల ఈ విధంగా స్పందించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రమని సీఎం రేవంత్ పేర్కొనడం సరికాదు. ధాన్యం దిగుబడి, జీఎస్‌డీపీ, వృద్ధిరేటు, అత్యధిక బడ్జెట్‌స్థాయి వంటి అంశాల్లో అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం ధ్వంసం చేస్తున్నారు. కొత్త రాష్ట్రమే అయినా తడబాటు లేకుండా గొప్పగా పురోగమిస్తున్నామని గతంలోనే చెప్పాను. 2014లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29వేల కోట్లు. ఏటా రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల ఆదాయం పెరిగేది. 2023-24లో రూ.1.19లక్షల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వచ్చింది. పన్నేతర ఆదాయం కూడా 2014లోనే రూ.6వేల కోట్లు.. 2023-24లో రూ.20వేల కోట్లు ఉంది. కేంద్రం పంపిణీ చేసే పన్నుల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోంది" అని ఈటల రాజేందర్ వివరించారు.

## ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వ చర్చలు సఫలం

హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. నేడు(మే7వ తేదీ, బుధవారం) ఆర్టీసీ జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. ఈ మేరకు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ జేఏసీ.. తమ సమ్మెను వాయిదా వేసుకుంది.

సమ్మెను వాయిదా మాత్రమే వేస్తున్నాం

సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నామని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్ లో సమ్మె చేయక తప్పదని హెచ్చరించింది. సమ్మెను తాత్కాలికంగా మాత్రమే వాయిదా వేస్తున్నామని, ఆర్టీసీ కార్మికులంతా సమన్వయంగా ఉండాలని, మరోసారి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉండాలనిర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న తెలిపారు. 'రవాణా శాఖ మంత్రి తో చర్చలు జరిపాం..ఆర్టీసీ యూనియన్ ల పై ఆంక్షలను ఎట్టివేస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ లోఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తాం అన్నారు. ఉద్యోగం భద్రతపై సర్కులర్ విడుదల చేస్తామన్నారు. విద్యుత్ బస్సులు కేంద్రం నుంచి రాయితీ లో కొని ఆర్టీసీ కీ ఇప్పిస్తామన్నారు. కారుణ్య నియామకాలను రెగ్యులర్ ప్రాతిపథకన చేస్తామన్నారు.. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం విషయంలో సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం,మంత్రిమీద నమ్మకం తో సమ్మెని తాత్కాలిక వాయిదా వేసుకుంటున్నాం. సమస్యలు పరిష్కరించకపోతే మళ్ళీ సమ్మెలోకి వెళ్తాం' అని అన్నారు. తమ హామీలపై స్పష్టత రాకపోతే తాము మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచే సమ్మెకు దిగుతామని గత నెల ఆరంభంలోనే ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. ఈ మేరకు జేఏసీ నేతలు ఇటు ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు, అటు లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకపోవడంతోనే సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించారు. అయితే ఈ ఆర్టీసీ కార్మికుల సమ్మె అంశాన్ని సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం.. (మే 6వ తేదీ, మంగళవారం) వారిని చర్చలకు పిలిచింది.

### ఉద్యోగుల సమస్యలపై అధికారుల కమిటీ ఏర్పాటు

ఒకవైపు ఆర్టీసీ జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చి ప్రభుత్వంతో చర్చలకు వెళ్లిన సందర్భంలోనే తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చల కోసం ఓ కమిటీని సర్కార్ చేసింది. ముగ్గురు సీనియర్ ఐఏఎస్ లతో కమిటీ ఏర్పాటు చేశారు. అధికారుల కమిటీలో నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణ భాస్కర్ లు ఉన్నారు. ఉద్యోగులతో వారి సమస్యలపై చర్చించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం ఈ అధికారుల కమిటీ విధి.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి ...

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై

సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 06. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ పంచాయతీ రాజ్



విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి

## సీ.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి.....

**నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం....**

**మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....**



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 06 వరంగల్, మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని వేంపాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు, పుట్ట పాక గ్రామం, మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఏక్లాస్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మంథని పట్టణం పాత పాల



కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి కి సంబంధించి జరుగుతున్న సీ.ఎన్.జి పనులను వేగవంతం చేయాలని, 3 రోజుల వ్యవధి లోగా ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యాసంగి పంట సీజన్ లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామని అన్నారు.మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ అందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ 3 రోజులలో పనులు పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులను కలెక్టర్ పరిశీలించి, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి,రామగిరి తహసిల్దార్ సుమన్, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మౌనిక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పరివార్ ఆధ్వర్యంలో
## 5 నిరుపేద కుటుంబాలకు చేయూత...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మే 06. గోదావరిఖని అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా, చిన్నారి చిట్టెటి మొక్ష్ ఆర్విక్ రెడ్డి జన్మదిన సందర్భంగా చిన్నారి యొక్క నానమ్మ- తాతయ్య సునీత-శ్రీనివాస్ రెడ్డి , తల్లి-దండ్రులు విక్రమ్ రెడ్డి-సౌమ్య దంపతులు అమ్మ పరివార్ నిర్వహించే "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా 5 నిరుపేద కుటుంబాలకు, నెలకి సరిపడా నిత్యావసర సరుకులు,26 కిలోల బియ్యం బ్యాగును ఒక్కొక్కరికి సుమారు 2500 రూపాయల సామాగ్రిని మంగళవారం గోదావరిఖని విట్టల్ నగర్ లోగల అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో అందజేశారు.అదేవిధంగా అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే నిత్య అన్నదాన సేవా కార్యక్రమాలకు వారి వంతు సహాయంగా, 50 కిలోల రైస్ బ్యాగ్ ను, కిరాణా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మొక్ష్ ఆర్విక్ రెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... చిన్నారి జన్మదిన వేడుకతో ఇలా ఎంతోమంది పేద కుటుంబాల్లో సంతోషాన్ని నింపడం వారికి ఎంతో ఆనందాన్ని కలిగించిందని, అమ్మపరివార్ వారి యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ పరివార్ సంస్థ దాత మీసాల సతీష్ కుమార్, సంస్థ నిర్వాహకులు, నాగరాజు, సిబ్బంది కరణ్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతి హై స్కూల్ పదవ తరగతి లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఎం.ఎస్.రాజ్ ఠాకూర్...




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 06. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గోదావరిఖని విశ్వభారతి హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,




ఈ విద్యా సంవత్సరంలో 582 మార్కులతో టాప్ స్కోరర్‌గా నిలిచిన విద్యార్థులను, 500 పై చిలుకు మార్కులు సాధించిన వారిని అభినందించారు. విద్యార్థులు రానున్న రోజుల్లో ఉన్నత స్థానాల్లో చేరాలని, సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యారంగంలో ఇటువంటి విజయాలు ప్రతి విద్యార్థిలోనూ నూతన ఉత్సాహాన్ని నింపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, వారికీ మరింత సహకారం అందించాలని నిర్ణయించారు.

## వారం రోజులలో

## పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు పూర్తి చేయాలి....

పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు

పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 06. పెద్దపల్లి పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు



పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవన కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని, పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జోన్ 8 లో సచివాలయం నెంబర్ 21086 473
## వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ స్పెషల్ అనుమతులు...!!!!

నేనే రాజు... నేనే మంత్రి...!!!నన్ను అడిగేది ఎవడ్రా....!!!!



( జనం రిపోర్టర్ ) :జోన్ 8 పరిధిలో వార్డ్ సెంబర్ 90 కాలని వాటర్ సప్లై ఆఫీస్ ప్రక్కనే ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా టేకు చెట్లు. మర్రి చెట్లు. మామిడి చెట్లు. కొట్టి డబ్బులకు అమ్ముకొని సోము చేసుకొన్న వైనం.టేకు చెట్టు నరకాలీ అంట్టే లేదా అటవీ శాఖ



అనుమతులు తప్పని సరిగా ఉండాలి...!!ఎటువంటి నిర్మాణం చెయ్యాలి అంట్టే జీవీఎంసీ అనుమతులు తప్పనిసరి...!!దేవాలయాలు. అన్నదాన సత్రాలు.మరి ఏ ఇతర ఆధ్మాతిక నిర్మాణాలు చేయాలంటే కచ్చితంగా దేవాదాయ. ధర్మాదాయ శాఖ అనుమతులు ఉండాలీ... !!!.కాలనీలో 21086 473 పరిధిలో తమ ఉద్యోగ ఆదికారాన్నీ అడ్డు పెట్టీ అక్రమ నిర్మాణ దారులకు కొమ్ముకాసి ... కాసుల వర్షం కురిపించుకోంటున్నాడు అని స్థానికుల వాదనా...!!!దేవాదాయ ధర్మాదాయ శాఖ అనుమతులు లేకుండా భారీ రేకుల షెడ్డులో నిర్మాణం.. చోద్యం చూస్తున్న జోన్ 8 టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారు..!!!అధికారం ఉన్నది... తాము ఏమి చేసినా ఆడినవాళ్లు లేరు.. తాము అక్రమ నిర్మాణంపై కొమ్ము కాసినా చెల్లుబాటు అవుతుంది అని విర్ర విగుతున్న వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ...!!!

## రైతు ముంగిట్లో - వ్యవసాయ అధికారులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) :దేశంలో ఆధార్ మాదిరి ప్రతి రైతుకు యూనిట్ ఐడి కార్డు పంపిణీ ఇస్తామని అమరచింత మండల వ్యవసాయ అధికారి అరవింద్ అన్నారు.వారం రైతు మింగిట్లో ఆ అధికారులు కార్యక్రమంలో అమరచింత మండలం, చంద్రగట్టు గ్రామం లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఫార్మర్ రిజిస్ట్రీ( దేశం మొత్తం మీద ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు వున్నట్టే, ప్రతి రైతుకు కూడా ఒక యూనిక్ ఐడి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుంది. దీని కొరకు రైతులు ఆధార్, పట్టాదార్ పాసు పుస్తకం , సెల్ నెంబర్ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి, లేదా మీసేవ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని అన్నారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ ని తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. యూరియా వాడకం తగ్గించడం.ఫామ్ ఆయిల్ సాగు, లాభాలు.విత్తన శుద్ధి, వానాకాలంలో వేసే పంట రకాల ఎంపిక.విత్తన రశీదు భద్రపరుచుకోవడం, నకిలీ విత్తనల విషయంలో మోసపోకుండా ఉండడం.పచ్చిరొట్ట పంటల సాగు, లాభాలు.క్రిమి సంహారక మందుల అతి వాడకం తగ్గించి , పర్యావరణాన్ని కాపాడుకోవడం.మొదలైన విషయాల మీద వ్యవసాయ విస్తరణ అధికారిణి హరిత రెడ్డి ఛంద్రగట్టు గ్రామ రైతులకు వివరించారు.

## ఈనెల 20వ తేదీ జరిగే
## సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి సిఐటియు



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) :పెదకాకాని మంగళవారం ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని దానిలో భాగంగా సమ్మెలో పాల్గొంటున్నా ము అని తెలియజేస్తూ పెదకాకాని గ్రామపంచాయతీ సీనియర్ అసిస్టెంట్ రాజారాం కి సమ్మె నోటీసు ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులకు పంచాయతీ కార్మికులకు మనదేశంలో స్వాతంత్రం రాక పూర్వమే బ్రిటిష్ కాలము నుండి ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 వర్క్ మెన్ కాంపెన్ నేషన యాక్ట్ 1923 వేతనాల చెల్లింపు చట్టం 1935 తోసహా కనీస వేతనాలు చట్టం 1948 బోనస్ గ్రాద్యుటి పిఎఫ్ ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ గా మార్చి వేసింది ఈ లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను హరిస్తాయి సంఘం పెట్టుకునే హక్కును సమ్మె హక్కును నిరు వీర్యం చేస్తున్నాయి ఉద్యోగ విధానంలో ఫిక్సడ్ ధర్మో ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చివేస్తాయి వేతనాలు అడిగే హక్కులను కార్మికులు కోల్పోతారు ఎంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు ఈనెల 20వ తేదీ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. మన రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు గత ఎనిమిది సంవత్సరాలుగా జీతాలు పెరగలేదు మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న విధుల నే పంచాయతీ కార్మికులు కూడా నిర్వహిస్తున్నారు అయినా వారికి 14000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు రాష్ట్రమంతా ఒకే జీతం లేదు కనీస వేతనాలు గుర్తింపు కార్డులు పిఎఫ్ ఈఎస్ఐ దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం మొదలగు వాటికి సంబంధించి ఆరేళ్ళ క్రితం జీవో జారీ చేసిన జీవో నెంబర్ 132. 142. 680. జీవోలు నేటికీ అమలు కావడం లేదు గతం నుండి పనిచేసిన వారికి టెండర్లతో సంబంధం లేకుండా వీధుల్లో కొనసాగించాలని 2015 మరియు 2023 లో హైకోర్టు ఇచ్చిన తీర్పును బుట్ట దాఖలు చేస్తున్నారు అక్రమ తొలగింపులు వేధింపులు కొనసాగుతున్నాయి ఈ సమస్యల పరిష్కారం కోసం మే 20వ తేదీ దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొంటారని అన్నారు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలి మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధముగా పంచాయతీ కార్మికులకు 21000 జీతం చెల్లించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు జి రాజ రమేష్ ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ పాలపర్తి ఆదిలక్ష్మి పి సుజాత కొండ రాజకుమారి రావినూతల మేరీ రోజు జైపాల్ ఆవాజ్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆర్జి -1ఓసిపి -5 ఓబీ వెలికితీత పీసీ పటేల్ కంపెనీ లో ప్రమాదవశాత్తూ మృతి చెందిన కార్మికుడికి 82 లక్షల పరిహారం, ఉద్యోగ హామీ....



రామగుండం:( జనం రిపోర్టర్ ) :రామగుండం: మే 06.ఆర్జి -1ఓసిపి -5ఓబీ వెలికితీత పీసీ పటేల్ కంపెనీ లో పనిచేస్తున్న సూపర్‌వైజర్ వికాస్ ఇటీవల జరిగిన ప్రమాదంలో దుర్మరణం పొందాడు. ఈ ఘటనపై కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మిక సంఘాల నాయకులు కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలనే లక్ష్యంతో యాజమాన్యంతో కఠినంగా చర్చలు జరిపారు.ఈ చర్చల ఫలితంగా ప్రమాద బీమా డబ్బులు కాకుండా, ప్రత్యేక నష్ట పరిహారంగా ?42 లక్షల రూపాయలను యాజమాన్యం ప్రకటించింది. ప్రమాద బీమా మొత్తంతో కలిపి మొత్తం పరిహారం దాదాపు రూ 72 లక్షల నుండి రూ 82 లక్షల వరకు వచ్చే అవకాశం ఉంది.అంతేగాకుండా, వికాస్ కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించేందుకు కూడా యాజమాన్యం అంగీకరించింది. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, "ఈ విషాద సమయంలో కార్మికుడి కుటుంబానికి ఐఎన్టియుసి అన్ని విధాలుగా అండగా



ఉంటుంది. ఇది కేవలం ఆర్థిక పరిరక్షణ కాదు, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఒక విజయం" అని తెలిపారు.ఈ సంఘటన కార్మికుల ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడుతున్న ఐఎన్టీయూసీ నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు నరసింహ రెడ్డి, ధర్మపురి, సదానందం తో పాటు ఇతర కార్మిక సంఘాల నాయకులు యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## జములమ్మ ఆలయం వద్ద భక్తుల ప్రత్యేక పూజలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి( జనం రిపోర్టర్ ) :అమరచింత మునిసిపాలిటీ శివారులో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ జములమ్మ ఆలయం వద్ద మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఫిబ్రవరి మొదటి వారం నుండి అమ్మవారికి ప్రతి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయం ఆరు బయట అమ్మవారికి భక్తులు నైవేద్యం సమర్పించారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు సైతం ఈ వేసవికాలం మొత్తం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. ఆలయం వద్ద ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. ఉన్న రెండు షెడ్లు సరిపోక ఎండలోనే భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద చెట్లు పెంచకపోవడంతో ఎర్రటి ఎండలో భక్తులు నానా అవస్థలు పడ్డారు.

## అమరచింతలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయండి
## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో జూనియర్ కాలేజీ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆరోపించారు. సోమవారం ఆయన అమరచింత లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమరచింత మండలం, మునిసిపాలిటీ ఏర్పడి అనేక సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు ఈ ప్రాంతంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయడంలో గత ప్రస్తుత విఫలమయ్యారని ఆరోపించారు. ఇటీవల మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తామని ఇదే సంవత్సరంలో అకాడమిక్ ఇయర్ ప్రారంభమవుతుందని మాట ఇచ్చి ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని ఆరోపించారు. అమరచింత మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటికే 10వ తరగతి పూర్తయి విద్యార్థులు కాలేజీ కోసం ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఈ సంవత్సరం అమరచింతలో అకాడమిక్ ఇయర్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాల్, చేతన్, మైబు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## జడ్డంగి మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రంపచోడవరం టీమ్.
## రూ 40 వేలు నగదు షీల్డ్ అందజేత.




రాజవొమ్మంగి, మే 6 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని జడ్డంగి గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతగా రంపచోడవరం దినేష్ లెవెన్ టీమ్ విజయం సాధించింది. నలభైరోజులు గా జడ్డంగి గ్రామంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ లో 53 టీమ్ లు పోటీ పడ్డాయి. ఫైనల్ పోటీలో జడ్డంగి స్టార్ లెవెన్ టీమ్, దినేష్ లేవన్ టీమ్ లు తలపడ్డాయి. రంపచోడవరం టీమ్ 12 ఓవర్లకు 67 పరుగులు చేసి అలౌట్ అయ్యారు. జడ్డంగి టీమ్ 12 ఓవర్లకు 57 పరుగులు చేయగా 10 పరుగులు తేడాతో రంపచోడవరం టీమ్ విజయం సాధించారు.మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గా నాని, మ్యాన్ అఫ్ ది సిరీస్ గా ప్రవీణ్, బెస్ట్ ప్లేయర్ వల్లూరి చిన్న లకు షీల్డ్ మెడల్స్ ను నిర్వాహకులు అందించారు. విన్నర్ రంపచోడవరం టీమ్ కు షీల్డ్, రూ. 40 వేలు చెక్ ను గ్రామ పెద్దలు మరియు టోర్నమెంట్ నిర్వాహకులు అందించి అభినందించారు. రన్నర్ జడ్డంగి టీమ్ కు రూ. 20 వేలు చెక్, షీల్డ్ ను అందించారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి అన్నారు. రంపచోడవరం టీమ్ క్రీడా స్పూర్తిని గణజాల తాతారావు, సింగిరెడ్డి రవి, అడపా కామేశ్వరరావు అభినందించారు.40 రోజులు పాటు క్రీడాకారులకు డ్రింక్ లు పూర కామేశ్వరరావు, క్రికెట్ బాల్స్ ను కొప్పిలి సత్యనారాయణరెడ్డి, మెమోంటో లను ఆద్య రమేష్ ఏర్పాటు చేశారు.విన్నర్, రన్నర్ కప్ లను వల్లూరి మణికంఠ ( గండేపల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం)లు ఏర్పాటు చేశారని కమిటీ తెలిపారు. మ్యాన్ అఫ్ ద మ్యాచ్, మ్యాన్ అఫ్ ద సిరీస్ కు నగదు ప్రోత్సాహాన్ని ఉపాద్యాయులు అడపా కామేశ్వరరావు ప్రత్యేకంగా అందించారు. అలాగే టోర్నమెంట్ నిర్వహించటానికి సహకరించిన యువతకు ప్రత్యేకంగా షీల్డ్ లు ఇవ్వటం జరిగింది. స్థానిక పెద్దలు పోటీలకు నగదు సహాకారాన్ని ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు కొంగర మురళీ కృష్ణ, దాసరి నాగేశ్వరరావు, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, గణజాల తాతారావు, సింగిరెడ్డి రవి, కాళ్ళకూరి రాంబాబు, పూర నానాజీ, గుడివాడ రాజేష్, దొంగర శ్రీనివాస్, అడపా కామేశ్వరరావు, కె. దుర్గబాబు, డా. ఎల్ దుర్గబాబు, కానెం బాబ్జి, లకంసాని మల్లిబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శుశాంత్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం
### హెూప్స్ ఫౌండేషన్ దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో



పొదిలి ( జనం రిపోర్టర్ ) : జగిత్యాలకి చెందిన శుశాంత్ పుట్టినరోజు సందర్భంగా, ఆయన తల్లిదండ్రులు కిరణ్ కుమార్ గారు మరియు జ్యోతి గారు, ఆయన సోదరి సాత్వికతో కలిసి, తమ కుటుంబ సభ్యుల ఆశీర్వాదాలతో ఒక ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. నాన్నమ్మ తాతయ్యలు: అరకె గంగారాం గారు రాధ గారు, అమ్మమ్మ తాతయ్యలు: లవంగ మల్లారెడ్డి గారు మరియు లేట్ పద్మ గారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం మరింత పవిత్రంగా సాగింది.పొదిలి పరిసర ప్రాంతాల్లో నివసించే నిరుపేదలు, మరియు వ్యాజకులకు ఈ రోజు ప్రత్యేకంగా మంచి భోజనం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని హెూప్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించడం విశేషం.ఈ సేవా కార్యక్రమం ద్వారా శుశాంత్ చిన్న వయస్సులోనే సహానుభూతి, దయార్ద్రత, మానవతా విలువలను జీవితంలో కలిగించుకున్నవాడిగా నిలిచాడు. ఈ పుణ్య కార్యం శుశాంత్ జీవితానికి మంచి ఆదర్శంగా నిలవాలని, ఇలా మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎదుగుతూ ఉండాలని ఆశిస్తున్నాం.

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ తోకలిసి మందమర్రిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ని సందర్శించిన
## పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 06. పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల జిల్లా కలెక్టర్ తో కలిసి మందమర్రిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ని సందర్శించారు.సెంటర్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముఖా ముఖి చర్చలు జరిపారు.విద్యార్థుల అవసరాలు, సమస్యలు, కేంద్రంలోని ప్రత్యేకతలను ఎంపీ సమీక్షించారు.టెక్నికల్ శిక్షణ, ఉపకరణాల అందుబాటుపై అధికారులు ఇచ్చిన వివరాలను పరిశీలించారు.విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు.గ్రామీణ యువతకు ఆధునిక శిక్షణ అందించడంలో ఎ టి సి కీలక పాత్ర పోషిస్తోందన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ మార్గదర్శకాలు రూపుదిద్దుతాయని తెలిపారు.ఈ సందర్శనలో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆశా లను కార్మికులుగా గుర్తించి
## 25వేలు కనీస వేతనం ఇవ్వ.




రేపల్లె. ( జనం రిపోర్టర్ ) : ఆశాలను కార్మికులుగా గుర్తించి, కనీసవేతనం 26వేలు ఇవ్వాలని,ప్రమాద భరితం అయన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని...మే20 దేశవ్యాప్తం సమ్మె... సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్‌లి ఈరోజు జరుగుతున్న ఆశాడేల్లో రేపల్లె పట్టణం మరియు విశ్వేశ్వరం, మొల్లగుంట పీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్స్ 20వ తేదీ సమ్మెలో పాల్గొంటున్నట్లు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించడం జరిగింది... రేపల్లెలో పట్టణ క్లస్టర్ ఆఫీసర్ ఎస్ రమేష్ గారికి వినతిపత్రం అందించిన అనంతరం సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్మికులుకు కనీస వేతనాలు అమలు చేయకపోను కార్మికులను బానిసలాగా మార్చే లేబర్ కోడ్స్ అమలుచేయటం దారుణం అని అన్నారు,ఆశవర్కర్స్ ఒప్పంద జీఓలు విడుదలచేయాలని,కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,ప్రభుత్వ రంగసంస్థలు పరిరక్షించాలని,ఆశాలను కార్మికులుగా గుర్తించి చట్టబద్ధమైన సౌకర్యాలు,సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని కోరుతున్నాము.గత 20 సంవత్సరాలుగా పేదప్రజలకు ఆరోగ్యసేవలు అందిస్తున్నారు.ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని ఇతర సౌకరక్యాలను కల్పించాలని కోరుతున్నాము, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కోరుతున్నాము.విధినిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో ఆశావర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారు. ప్రభుత్వం ఆశావర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాము, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అశా వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మే20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశావర్కర్స్ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.వీరలక్ష్మి, గ్లోరీ,పావని,దేవి మరియు సిఐటియు నాయకులు కె ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు...

## కిషోర బాలికలకు అవగాహన సదస్సు




రేపలే. ( జనం రిపోర్టర్ ) : బాపట్ల జిల్లా మహిళా అభిరుద్ది మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రేపల్లె ఐసీడీస్ ప్రాజెక్ట్ పరిధిలో గల రేపల్లె మండలం, నగరం మండలం మరియు రేపల్లె మున్సిపాలిటీ ల నందు ఈ రోజు కిషోరి వికాసం సమ్మర్ కాంపెయిన్ ను అన్ని గ్రామాలలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఋతు శ్రావం, పరిశుభ్రత, ఆరోగ్యం మరియు శ్రేయస్సు మొదలగు అంశాల పై అవగాహన కల్పించటం జరిగింది. మంగళ వారం రేపల్లె మండలం లోని తుమ్మల గ్రామం నందు పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఏం సుచిత్ర సూపర్వైజర్లు పి నాంచారమ్మ మహిళా సంరక్షణ కార్యదర్శి సువర్ణ అంగన్వాడీ కార్యకర్తలు ఎం వెంకటరమణ ఎం పద్మ కిశోర బాలికలు పాల్గొన్నారు

### నేడు ఎన్నెపల్లిలో
## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయాలి..!!
### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దళితరత్న గ్రహీత అవార్డు బి. శివరాజ్..!!
### నవాబుపేట మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దివిటీ ఆనందం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మే 6 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా మున్సిపాలిటీకేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నవాబుపేట మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంగం సభ్యులందరూ తప్పకుండా హాజరు కావాలని మండల యువజన సంఘం అధ్యక్షుడు ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.



జిల్లాలోని వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలు హాజరవుతున్న సందర్భంగా. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మూలల నుండి అంబేద్కర్ యువజన సంఘాల వారసులు అభిమానులు అందరూ హాజరుకావాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దళితరత్న గ్రహీత అవార్డు బి శివరాజ్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మా గొప్ప మహానేత అని అన్నారు. అలాంటి మహానీయుని విగ్రహ ఆవిష్కరణకు వేలాది మంది యువజన సంఘాల నాయకులు అందరూ హాజరయ్యి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

## వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి...
### సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి...
### అధైర్యపడొద్దు అండగా ఉంటామని
### మామిడి రైతు మల్లయ్యను ఓదార్చిన సీపీఐ నాయకులు..




చిగురుమామిడి: ( జనం రిపోర్టర్ ) : మండలంలో వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి,గాగిరెడ్డిపల్లి గ్రామాలలో చెన్నవేణి మల్లయ్య అనే రైతు మామిడి తోటను,ఇందుర్తి గ్రామంలో చింతపూల నరేందర్ 15ఎకరాల వరి పంటను,సుందరగిరిలోని గంగు కుమార్ కు చెందిన ఇంటి రేకుల షెడ్డు కూలిపోయిన దాన్ని సీపీఐ మండల



కార్యదర్శి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా మండలంలో ఈదురుగాలు,వడగండ్ల వానల వల్ల రైతుల పంటలు,తోటల పండ్లు,కాయలు నేలకొరిగి పోవడం మూలంగా అపారమైన నష్టం వాటిల్లిందని,ఎంతో కష్టపడి రైతులు పంటలను కాపాడుకుంటే అకాల వర్షం కురిసి అనేక మంది రైతులకు పంటల నష్టం కలిగిందనీ,వరి ధాన్యం తూకం వేసి తరలించడంలో సెంటర్ నిర్వాకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, యుద్ధ ప్రాతిపదికన తరలించాలని చెప్పారు.ఈదురు గాలులకు మామిడి తోటలకు ఉన్న కాయలు,పండ్లు నేల రాలయని దానివల్ల కూడా చాలా మంది రైతులు నష్టపోయారని,రాలిన కాయలు,పండ్లు అమ్మితే సరైన ధర లేక పెట్టిన పెట్టుబడులు కూడా రాక నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర బిసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని,ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న మామిడి తోటలకు,మొక్కజొన్న కు,తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు, వ్యవసాయ అధికారులచే పంటలను,మామిడి తోటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ఎకరా మామిడి తోటకు 50వేలు,మొక్కజొన్న పంటకు 40వేలు వడ్లకు తగిన నష్టపరిహారం అందించాలని లక్ష్మారెడ్డి కోరారు.పంటల పరిశీలన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మీ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,సీపీఐ మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ,పైడిపల్లి వెంకటేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి గోలీ బాపు రెడ్డి,సుందరగిరి, గాగిరెడ్డి పల్లె గ్రామ శాఖ కార్యదర్శులు ఎలగందుల రాజు,మంద ఎల్లయ్య,మాజీ కార్యదర్శి తాళ్ళపెల్లి చంద్రయ్య,గందె కొమురయ్య,బుర్ర రాజయ్య గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### రామగుండం ఎన్టిపిసి బూడిద చెరువు సమీపంలో
## గ్రీన్ బెల్ట్ అభివృద్ధి కోసం ప్లాంటేషన్ డ్రైవ్....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 06. ఎన్టిపిసి రామగుండం, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతా, మంగళవారం ప్లాంటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు,ఆయన తో పాటు జి ఎం ఎ.కె. త్రిపాఠి, రామగుండంబీ ముకుల్ రాయ్, జీఎం (ఓ అండ్ ఎం), తెలంగాణ కె.సి. సిధ్య రాయ్,జి ఎం (ఆపరేషన్), బిజోయ్ కుమార్ సిక్దార్, హెడ్ హెచ్‌ఆర్ (ఆర్ అండ్ టి), ఎన్టిపిసి ఆర్‌ంటి, టి ఎఫ్ డి సి ఎల్ జట్టు నుండి ఇతర అధికారులు.పాల్గొన్నారు.ఎన్టిపిసి ఆర్‌ంటి చేసిన ఈ ప్రయత్నాలు పర్యావరణ సమతుల్యతను మెరుగుపరచడం, కార్బన్ సీక్వెస్ట్రేషన్‌ను పెంచడం, పరిసర ప్రాంతాలలో, చుట్టుపక్కల జీవవైవిధ్యాన్ని పెంచడం ఉపయోగ పడుతాయని అన్నారు.ఎన్టిపిసి తోటల




కార్యక్రమాలలో చురుకుగా నిమగ్నమై ఉంది, అటవీ నిర్మూలనపై దృష్టి సారించింది, దాని విద్యుత్ ప్లాంట్ల చుట్టూ కార్బన్ సింక్లను పెట్టడం జరిగింది.ఎన్టిపిసి రామగుండం తెలంగాణ మొక్కల ప్రాంగణంలో, చుట్టుపక్కల గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేయడానికి ప్రారంభమైనప్పటి నుండి విస్తృతమైన తోటల డ్రైవ్‌లను చేపట్టారు.స్థిరమైన అభివృద్ధికి దాని నిరంతర నిబద్ధతలో భాగంగా, ఎన్టిపిసి తెలంగాణ సెలైన్ నేల, అసమాన భూభాగాల బారిన పడిన భూమిపై తోటల చొరవను ప్రారంభించింది, ఇది గతంలో మొక్కల పెరుగుదలకు ఆటంకం కలిగించింది. గ్రీన్ బెల్ట్ అభివృద్ధి కోసం తెలంగాణ ప్లాంట్ బూడిద చెరువు సమీపంలో ల్యాండ్ లెవలింగ్, సైట్ సంసిద్ధతను చేపట్టిన తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎఫ్‌డిసిఎల్) సహకారంతో ఈ చొరవ జరిగింది. జిప్సం, ఎరువును ఉపయోగించి మంచి భూమి పొరలు, నేల కండిషనింగ్ ద్వారా తోటల కోసం భూమిని తయారు చేశారు. 33 ఎకరాలలో వివిధ రకాలైన స్థానిక జాతుల 33,000 మొక్కలను నాటే పనితో ఎన్టిపిసి తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎఫ్‌డిసిఎల్) ను అప్పగించింది.



## చిలువూరులో

## మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ మహిళల నిరసన.




పెదకాకాని దుగ్గిరాల ( జనం రిపోర్టర్ ) : మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండల పరిధి చిలువూరు గ్రామంలో ఇటీవల ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ స్టేట్ సెల్ కన్వీనర్ హైకోర్టు న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో మహిళలు నిరసన తెలిపారు. ఈ మేరకు మంగళగిరి ఆటోనగర్ లోని ఎక్సైజ్




శాఖ కార్యాలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు. మద్యం దుకాణాన్ని తొలగించాలి అంటూ వారు నినాదాలు చేశారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ విశాంత్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం నాగరాజు, మహిళలు మాట్లాడుతూ, ఇప్పటికే గ్రామంలో ఓ మద్యం దుకాణం ఉందని అయినప్పటికీ అదనంగా మరో దుకాణాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం దారుణమని అన్నారు. సమీపంలో పాఠశాల ఉందని, ఇటుగా నిత్యం విద్యార్థులు, మహిళలు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. మద్యం వలన కుటుంబాలు చిద్రం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మద్యం దుకాణాన్ని తొలగించాలని కోరగా, ఎక్సైజ్ శాఖ కమిషనర్ ప్రశాంత్ కుమార్ సానుకూలంగా స్పందించారని, మద్యం దుకాణానికి అనుమతులు నిలిపివేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున గ్రామ మహిళలు, మంచికలపూడి రాహేల్, శిఖా సుందరమ్మ, వల్లభాపురం నాగరత్నం, చిలుకూరి అవ్వమ్మ, చిలువూరు నిర్మల,గరికపూడి నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి సెంటర్ లో మొదలైన హైడ్రా కూల్చివేతలు



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్, మే 06 :హైదరాబాద్ నగరంలో మరోసారి హైడ్రా అధికా రులు భారీ కూల్చివేతలు చేపట్టారు. ఈ సారి గచ్చి బౌలిలో సంధ్య కన్వెన్షన్ సెంటర్ మినీ హాల్ , ఫుడ్ కోర్ట్ను కూల్చివేస్తున్నారు. ఉదయం నుంచి మూడు భారీ హిటాచ్ బుల్డోజర్లతో కూల్చివేతలు ప్రారంభమ య్యాయి. ఈ కూల్చివేతలు పోలీసుల బందోబస్తు మధ్య జరగడం గమనార్హం. పోలీసులు ప్రతి దశలో కఠినంగా వ్యవహ రిస్తూ, ఎవరినీ ప్రాంగణం లోకి అనుమతించకుండా గౌరవప్రదంగా కూల్చివేత లు కొనసాగించారు. అధికారులు ఈ కూల్చివే తలను చేస్తున్న సమ యంలో సదరు ప్రదేశంలో ఎటువంటి అవాంతరాలు జరగకుండా చూస్తూ, ఉన్న తాధికారులు ముందుకు వెళ్లారు. ఈ కూల్చివేతలు కొన్ని జానపదంగా ఉన్న శాసనాల, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతున్నాయి. సంబంధిత ప్రాంతంలో ఉన్న అనేక వ్యాపారాలు, ప్రాపర్టీలు ఈ కూల్చివేతకు గురయ్యాయి, దీంతో అక్క డ ఉన్న వ్యాపారుల నుండి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ కూల్చివే తలు ప్రాంతంలో సందే హాలను కూడా రేపా యి, ఎందుకంటే గతంలో కూడా హైడ్రా అధికారులు ఇలాంటి చర్యలను చేపట్టిన సందర్భాలు ఉన్నాయి. ప్రజలు, వ్యాపారులు, స్థానిక నాయకులు ఈ విధంగా చట్టబద్ధంగా తీసుకున్న చర్యలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇక, గచ్చిబౌలిలో ఈ కూల్చివేతలు కొన సాగితే మరిన్ని ప్రదేశాలు కూడా ఈ తరహాలో కూల్చివేతలకు గురయ్యే అవకాశం ఉంది.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె తాత్కాలిక వాయిదా?




జనం రిపోర్టార్, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మే 06 : ( జనం రిపోర్టర్ ) : ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మె తాత్కాలికంగా వాయిదా పడింది. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం అ వ్వడంతో సమ్మె వాయిదా పడింది. ఉద్యోగుల సమ స్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. నవీన్ మిత్తల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్‌తో కమిటీ ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరి ష్కారం సూచించనుంది. వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీ సమ్మెను వాయిదా వేస్తున్నామని, సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతామని వెల్లడించింది. ఉద్యోగ భద్రత కల్పించా లని ప్రభుత్వాన్ని కోరామని, ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సాను కూలంగా స్పందించిందని, ప్రభుత్వమే విద్యుత్ బస్సు లు కొని ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. కారుణ్య నియామకాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిం దని, సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని చెప్పామని, విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సాను కూలంగా స్పందించారని తెలిపారు. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించా రని, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించాం. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీ సమ్మెను వాయిదా వేస్తున్నాం. సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతాం. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరాం. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సాను కూలంగా స్పందించింది. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు చేపడతామన్నారు. వేతన సవరణ గురించి సాను కూలంగా స్పందించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సుదీర్ఘంగా చర్చించాం.తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేయాలని ఇటీవల టీజీఎస్ఆర్టీసీ ఐకాస నేతలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి వరకు చర్చలకు ఆహ్వానం రాకపోతే మే 7వ తేదీ నుం చి సమ్మెకు దిగుతామని ప్రకటించారు. ఈ క్రమంలోనే సోమవారం భారీ కవాతు సైతం నిర్వహించారు. ఆర్టీసీ కార్మిక సమస్యల పరిష్కారం కోసం మే 7న తెల్లవారుజాము నుంచి సమ్మెకు పిలుపునిచ్చినట్లు ఐకాస చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ వెల్లడించారు.

# పేద,సామాన్య,మధ్య తరగతి ప్రజలకు

# బస్సు, రైలు ప్రయాణాలు సుపరిచితమే, విమాన ప్రయాణం ఒక కల.

: రెక్కలు తొడిగిన ఆశలు,నింగిన తాకే కలలు..

:ప్రతిభకు ప్రేరణ ఆశయానికి గౌరవం వెరసి నింగికెగిసిన విమాన ప్రయాణం.

: ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, మే 6 : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు మంగళవారం నాడు ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నియోజకవర్గ పరిధిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులు వెంకట నాగ శ్రీ సాయి కంచికచర్ల (587), స్పందన వెంకట నాగ శ్రీ కంచికచర్ల (584), యశస్విని ముప్పాళ్ళ (583), అనూష తోటరావులపాడు (577),గూడూరు గణేష్ రెడ్డి అల్లూరు (573),సిరి వేరు నవ్య వెల్లంకి (570) లను తల్లిదండ్రులు,విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతలతో కలిసి సన్మానించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ రోజు ఒక మంచి కార్యక్రమం చేస్తున్నాము చాలా సంతోషంగా ఉంది.ప్రపంచంలో అతి కొద్ది మంది చదువుకునే స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు వారి ఆధ్వర్యంలో విద్యాశాఖ ఏ విధంగా ఆధునికంగా పరుగులు పెడుతోందో మనం చూసాం. గత ఐదేళ్లు వైసిపి పాలనలో విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారు. ఈరోజు విద్యా వ్యవస్థను మొత్తం క్రమబద్దీకరణ చేస్తూ విద్యార్థుల యూనిఫామ్, పుస్తకాలు, సిలబస్, సబ్జెక్టులు అన్నీ కూడా ఒక గాడిలో పెట్టుకుంటూ విద్యా వ్యవస్థను




పటిష్టం చేస్తున్నారు రాష్ట్ర మంత్రి యువనేత నారా లోకేష్ . ఈ సందర్భంగా నారా లోకేష్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఒక విజనరీ లీడర్ ప్రపంచ ప్రఖ్యాత నేతలలో అగ్రగామి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇటీవలే అమరావతి పునర్మాణ పనులకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయడం జరిగినది.ఎన్నో కంపెనీలు అమరావతిలో రాబోతున్నాయి.ఈరోజు నందిగామలో ఒక మంచి నిర్ణయం తీసుకున్నందుకు చాలా సంతోషం గా ఉంది. ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో నియోజకవర్గంలోని టాప్ ఫైవ్ విద్యార్థులకు బహుమతిగా ఈరోజు విమాన ప్రయాణం చేయించడం జరుగుతున్నది. కానుకలు బహుమతులు అంటే వస్తు రూపంలో కాకుండా ఒక అనుభూతిని కలిగించే విధంగా పార్టీ ఆదేశానుసారం విద్యార్థిని విద్యార్థులతో గన్నవరం నుంచి హైదరాబాద్ వరకు విమానంలో నేను కూడా ప్రయాణం చేయబోతున్నాను. ఈ కార్యక్రమం ఒక స్ఫూర్తిదాయకంగా కార్యక్రమ నిర్వహణ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారై ఉంటారు. మధ్యతరగతి కుటుంబాలకు బస్సులో, రైలులో ప్రయాణం చేస్తారు కానీ విమాన ప్రయాణం ఒక కల. నేను ఎమ్మెల్యే అవ్వకముందు ఒక సినిమా చూశాను ఆ సినిమాలో ఒక చిన్న పిల్లవాడు తన జీవితంలో ఒక్కసారైనా విమాన ప్రయాణం చేయాలని కలగంటాడు. ఆ సినిమా చూసినా అనంతరం నేను ఒక నిర్ణయం తీసుకున్నాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తప్పకుండా ఈ అనుభూతిని అందజేయాలని అనుకున్నాను. ఈరోజు దానిని ఆచరణలో పెట్టడం చాలా సంతోషంగా ఉంది. పిల్లలకు ఈ అనుభూతి వారి కలలను సహకారం చేసుకోవడానికి మా ఈ ప్రోత్సాహం. భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు దేశ, విదేశాలలో విమానాలలో ప్రయాణం చేయాలని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆశిస్తూ వారికి నా శుభాకాంక్షలు.ఉన్నతమైన మార్కులను సాధించిన పిల్లలకు నా ఆశీస్సులు.

## శ్రీశ్రీ పట్టాలమ్మ తల్లికి బోనాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



రాజవొమ్మంగి, మే 6 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని వట్టిగెడ్డ గ్రామంలో మంగళవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, విజయభాస్కర్ దంపతులు వట్టిగెడ్డ గ్రామ దేవత శ్రీ శ్రీ పట్టాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు వట్టిగెడ్డ గ్రామ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్ని అమ్మవారికి బోనాలు సమర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మా సొంత గ్రామం వట్టిగెడ్డ ప్రక్క గ్రామం ఎర్రంపాడు గింజర్తి అని, అమ్మవారికి బోనాలు సమర్పణ గ్రామ ఆచారమని తెలిపారు వట్టిగెడ్డ గ్రామ నివాసులు మే నెలలో ఈ పండుగను ప్రతి యేటా ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు ఈకార్యక్రమంలో భక్తులు,కూటమి నాయకులు రంపచోడవరం డివిజన్ మార్కెట్ యార్డు చైర్మన్ లోతా లక్ష్మణరావు,గొల్లపూడి పెద్దిరాజు,ముప్పన కేశవ్, కనిగిరి శ్రీనివాస్,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సిఐ ఎన్ సన్యాసినాయుడు,ఎస్ఐ ఇ నరసింహ మూర్తి అధ్యక్షతన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## నేటి నుండి మన నీడ మనకు కనిపించదా?

## జనం రిపోర్టార్, సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్,



హైదరాబాద్, మే 06 : ఇప్పుడు భూమి మీద ఓ అద్భుతం జరగబోతోంది. ఖగోళ శాస్త్రం ప్రకారం మన నీడ ఈ నెల ఈరోజు నుంచి 14వ తేదీ వరకు కనిపించదు. ఈ తేదీల్లో మధ్యహ్నాం టైమ్ లో 2 నిముషాల పాటు మన నీడ కనిపించదు. ఈ విషయా న్ని ఇంటర్నేషనల్ ఆస్టరా యిడ్స్ సర్చ్ క్యాంపెయిన్ జాతీయ కన్వీనర్ మేకా సుసత్య రేఖ స్పష్టం చేశారు. ప్రతి ఏడాది రెండు సార్లు ఈ రకంగా మన నీడ కనిపించకుండా పోతుంది. ఎందుకంటే ప్రతి ఏడాది మకర రేఖ, కర్కాటక రేఖ మధ్యలో ఉన్న ప్రదేశాల్లో మధ్యాహ్నం సమయంలో సూర్యుడి కిరణాలు లంబంగా పడుతాయి. ఆ సమయంలో నిలువుగా ఉండే వస్తువుల నీడ కనపించకుండా పోతుంది. భూమి వక్షం 23.5 వంపు గా ఉన్నందున సూర్యుడి చుట్టూ భూమి తిరుగు తున్న టైమ్ లో.. సూర్యుడి స్థానం కూడా మారుతుంది. ఆ టైమ్ లోనే ఈ రెండు రేఖల మధ్య సూర్య కిరణాలు లంబంగా పడి మధ్యాహ్న సమయంలో నిలువుగా ఉండే వస్తువుల నీడ రెండు నిముషాల పాటు కనిపించదు. దీన్నే జీరో షాడోగా పిలుస్తారు. గతంలో ఇదే పాయింట్ ను బేస్ చేసుకుని నెపోలియన్ అనే సినిమా కూడా తెలుగులో వచ్చింది. అయితే ఇలాంటి సైన్స్ ప్రకారమే ఆ నీడ కని పించదు అని ఆ సినిమాలో చూపించలేదు. కేవలం ఏదో ఊహించి నీడ పోయింది అనే కాన్సెప్టుతో ఆ మూవీ తీశారు. అది మంచి హిట్ అయింది. ఇప్పుడు ఈ టాపిక్ తెర మీదకు రావడంతో.. 2017 లో వచ్చిన నెపోలియన్ గురించి చర్చ జరుగుతోంది.

## ఎమ్మెల్యే చేతులు మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రాజవొమ్మంగి,రంపచోడవరం,మే 6 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండల పరిధిలోని డి భీమవరం గ్రామంలో మంగళవారం రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం జల్ జీవన్ మిషన్ ద్వారా జరిగే వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ఆమె భూమి పూజ చేసి,పనుల ప్రారంభానికి కూటమి పార్టీల శ్రేణులతో కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణ రెడ్డి,జె. శ్రీనివాస్ చౌదరి,అన్నం సత్తిబాబు,రాధాకృష్ణ,మాణిక్యాల రావు,స్వప్న కుమారి,బాలయోగి,కృష్ణ మూర్తి,వై శ్రీనివాస్,వి సతీష్ కె శ్యామల రావు,నాగబాబు,చెక్కా శంకర్ బాబు, బాబురావు,కె రాజబాబు,నాగబాబు,వెంకటరమణ, అబ్బాయి రెడ్డి,వై శ్రీను,శ్రీనివాస్,ఏసు బాబు కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లబ్బర్తిలో కిషోర బాలికలకు అవగాహన సదస్సు




రాజవొమ్మంగి, మే 6 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని లబ్బర్తిలో శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో పద్దెనిమిది సంవత్సరాల లోపు యువతులతో కిషోరి వికాసం సమ్మర్ కాంపెయిన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడి పిఓ దేవమణి మాట్లాడుతూ ఋతుశ్రావం,పరిశుభ్రత,ఆరోగ్యం మరియు శ్రేయస్సు మొదలగు అంశాల పై అవగాహన కల్పించటం జరిగింది. పద్దెనిమిది సంవత్సరాల నిండి తరువాత యువతులు వివాహం చేసుకోవాలన్నారు. మైనార్టీ తీరకుండా వివాహం చేసుకుంటే చట్టరీత్యా నేరమని తెలిపారు పిల్లలు క్రీడలు పై మొగ్గు చూపాలని కోరారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు హెల్ప్ లైన్ నెంబర్ లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లబ్బర్తి సర్పంచ్ మిరియాల సత్యవతి,సెక్రటరీ వరాలయ్య,ఏఎన్ఎం మంగమ్మ,వరలక్ష్మి,లోవకుమారి,లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో మగధారమ్మ తల్లి సినిమానోత్సవం జరుపుకోవాలి

నిజాంపట్నం. ( జనం రిపోర్టర్ ) : మగధారమ్మ తల్లి సిడిమాను ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని : డీఎస్పీ శ్రీనివాసరావు.జనం రిపోర్టర్.నిజాంపట్నం మండలం నిజాంపట్నం గ్రామ దేవత శ్రీ మోఘదరమ్మ తల్లి సిడిమాను ఉత్సవాలలో భాగంగా గౌరవ బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు రేపల్లె డిఎస్పి శ్రీ ఆవుల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో మొగదారమ్మ దేవస్థాన కమిటీ పెద్దలు మరియు గ్రామ పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా డిఎస్పి గారు మాట్లాడుతూ పోలీస్ వారికి సిడిమాను ఉత్సవాలలో భాగంగా దేవస్థాన కమిటీ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించాలని తెలియపరచనారుతిరుణాల సందర్భంగా ఊరేగింపు సమయాలలో ఎవరూ కూడా గజ్జలు, కర్రలు మరియు ఆయుధాలు లాంటివి తీసుకురాకూడదని అలా ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ఉత్సవాలలో ఆయుధాలు తీసుకువస్తే వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనడం జరుగుతుందని తెలియపరిచినారు. తిరుణాల సందర్భంగా పోలీసువారి పటిష్టమైన బందోబస్తు తో పాటు దేవస్థాన కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో వాలంటరీను కూడా నియమించడం జరుగుతుందని తెలియపరచినారు. అదేవిధంగా ఉత్సవాలను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి సీసీ కెమెరాలు మరియు డ్రోన్ల వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది తిరుణాల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యకలాపాలలో ఎటువంటి అశ్లీనత ప్రదర్శించరాదని తెలియపరచడమైనది.తిరుణాల సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ఎటువంటి చర్యలు చేపట్టిన ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన సంబంధిత వ్యక్తుల మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడును అని తెలియపరచడమైనది అదే విధంగా తిరణాలకు వచ్చే భక్తులకు,మహిళలకు, చిన్న పిల్లలకు ,వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవస్థాన కమిటీ పెద్దలకు ఆదేశించడం అయినది.ఈ సమావేశంలో డిఎస్పీ గారితో పాటు రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు దేవస్థానం కమిటీ చైర్మన్ కన్నా శ్రీనివాసరావు మరియు బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు మరియు మొగదారమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# : చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురికావద్దు-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర, ( జనం రిపోర్టర్ ) : గంగాధర మండలం వెంకంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి,రైతులతో మాట్లాడి వారికి ఎమ్మెల్యే సత్యం భరోసా కల్పించారు.కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతు....ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని,అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని అన్నారు.జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తాం.ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులెవ్వరు ఆందోళనకు గురికావద్దు. తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం.కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేసి, ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని,ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే, సంబంధిత శాఖ అధికారులు, లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, నాయకులు బైరిశెట్టి సంపత్ తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో మగధారమ్మ తల్లి సినిమానోత్సవం జరుపుకోవాలి



నిజాంపట్నం. ( జనం రిపోర్టర్ ) : మగధారమ్మ తల్లి సిడిమాను ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని : డీఎస్పీ శ్రీనివాసరావు.జనం రిపోర్టర్.నిజాంపట్నం మండలం నిజాంపట్నం గ్రామ దేవత శ్రీ మోఘదరమ్మ తల్లి సిడిమాను ఉత్సవాలలో భాగంగా గౌరవ బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు రేపల్లె డిఎస్పి శ్రీ ఆవుల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో మొగదారమ్మ దేవస్థాన కమిటీ పెద్దలు మరియు గ్రామ పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా డిఎస్పి గారు మాట్లాడుతూ పోలీస్ వారికి సిడిమాను ఉత్సవాలలో భాగంగా దేవస్థాన కమిటీ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించాలని తెలియపరచనారుతిరుణాల సందర్భంగా ఊరేగింపు సమయాలలో ఎవరూ కూడా గజ్జలు, కర్రలు మరియు ఆయుధాలు లాంటివి తీసుకురాకూడదని అలా ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ఉత్సవాలలో ఆయుధాలు తీసుకువస్తే వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనడం జరుగుతుందని తెలియపరిచినారు. తిరుణాల సందర్భంగా పోలీసువారి పటిష్టమైన బందోబస్తు తో పాటు దేవస్థాన కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో వాలంటరీను కూడా నియమించడం



జరుగుతుందని తెలియపరచినారు. అదేవిధంగా ఉత్సవాలను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి సీసీ కెమెరాలు మరియు డ్రోన్ల వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది తిరుణాల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యకలాపాలలో ఎటువంటి అశ్లీనత ప్రదర్శించరాదని తెలియపరచడమైనది.తిరుణాల సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ఎటువంటి చర్యలు చేపట్టిన ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన సంబంధిత వ్యక్తుల మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడును అని తెలియపరచడమైనది అదే విధంగా తిరణాలకు వచ్చే భక్తులకు,మహిళలకు, చిన్న పిల్లలకు ,వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవస్థాన కమిటీ పెద్దలకు ఆదేశించడం అయినది.ఈ సమావేశంలో డిఎస్పీ గారితో పాటు రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు దేవస్థానం కమిటీ చైర్మన్ కన్నా శ్రీనివాసరావు మరియు బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు మరియు మొగదారమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కై పోరాడుదాం మహిళలపై హింసనువ్యతిరేకిద్దాం నేదునూరి జ్యోతి




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : కేంద్ర ప్రభుత్వం మహిళల శక్తి గురించి మాట్లాడుతుంది కానీ మహిళా శక్తిని నిర్వీర్యం చేసే సనాతన ధర్మాలను పాటించాలని నిరంకుశంగా వ్యవహరిస్తుందని దీనికి వ్యతిరేకంగా మహిళా లోకం ఉద్యమించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పిలుపునిచారు మంగళవారం రోజున దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్లో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్యదేవరకొండ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా జెండా ఆవిష్కరించిన భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అనంతరం లింగంపల్లి అనిత అధ్యక్షతన జరిగిన మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య ముఖ్య అతిథులుగా హాజరైన మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఉస్తేల సృజన,నేదునూరి జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా శక్తి గురించి ఆహార నియంత్రణ గురించి మాట్లాడుతూనే వ్యవస్థీకృత హింసకు పాల్పడడం జరుగుతుంది విద్య ఆరోగ్యం అంగట్లో సరుకుగా మారాయి పేదరికం ఆకలి చావులు అరికట్టడానికి 80 కోట్ల కుటుంబాలకు ఐదు కిలోల ధాన్యాన్ని కేంద్రం ఉచితంగా ఇవ్వవలసి వస్తుంది అంటే పేదరికం యొక్క తీవ్రత ఎంత ఉందో అర్థం అవుతుంది. పేదరికం అనివార్యంగా మహిళలపై ఎక్కువ




ప్రభావాన్ని చూపుతుంది ఎందుకంటే వారు తమ ఆరోగ్యము ఆకలి కంటే కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి గ్రామీణ పట్టణ ప్రాంతాలలో మహిళల వేతనాలు వ్యత్యాసలతో ఉన్నాయి పారిశుద్ధ కార్మికుల నుండి ఉపాధ్యాయులు ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు డాక్టర్ల వరకు కాంట్రాక్ట్ పద్ధతుల్లో నియమించడం ద్వారా వారి శ్రమ శక్తిని దోచుకుంటూ శాశ్వత ఉద్యోగాల్లో మహిళల యొక్క భాగస్వామ్యాన్ని తగ్గిస్తున్న సమాన పనికి సమాన వేతనం అందరిని ద్రాక్షగా మిగిలిపోయింది గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజుల పనిలో కూడా సమాన వేతనం ఇవ్వడం లేదు ప్రపంచ ఆకలి సూచికలో 127 దేశాలలో భారత్ ఐదవ స్థానములో ఉండటం సిగ్గుచేటైన విషయం రాజకీయ పార్టీలలో సామాజిక కోణం నుండి మహిళల యొక్క భాగస్వామ్యాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది చట్ట సభలలో నామినేటెడ్ పోస్టులలో 50 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించడం ద్వారా దేశ అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని సాధించడం సాధ్యమవుతుంది రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పడా న్ని స్వాగ తి స్తున్నామన్నారు కానీ అది రాజకీయ నిరుద్యోగా న్ని నివారించేది కాకూడదని సామాజిక ఆర్థిక సాంఘిక వెనుకబాటుతనాన్ని పోగొట్టడానికి వినియోగించాలన్నారు అద్దె బస్సులు పెట్రోల్ బంకులు కాంట్రాక్టులు మహిళలకు ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం అది ఏ మహిళలకు ఇస్తున్నారో ఎంపిక ఏ ప్రాతిపదికను చేస్తున్నారో చెప్పాలని అన్నారు ప్రజా పాలన పేరుతో నడుస్తున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారము మహిళా సాధికారి తకు నెలకు 2500 ఇప్పటికీ అమలు కాలేదని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు పొదుపు సంఘాల మహిళలు అభయ హస్తం పథకం కింద లక్షల రూపాయలు కట్టారని వాటిని వెంటనే అందజేయాలనీ డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, మహిళా సమాఖ్య నల్లగొండ జిల్లా కన్వీనర్ గిరి రమ,మహిళా సమాఖ్య నియోజకవర్గ నాయకులు లింగంపల్లి అనిత, బొల్లె మంజుల,పల్లె జ్యోతి, సోమిడి అలివేలు,గ్యార సంగీత,ముదిగొండ సరిత, కాటం జ్యోతి, పాత్లావత్ బద్ధి,జూలూరి మమత,జాహిర్ నిషా బేగం,గంగిడి సుజాత, నల్లవెల్లి స్వాతి, దాసరి గెల్వమ్మ, కడారి పార్వతమ్మ కేశమోని సత్యమ్మ, జూలూరి సోమమ్మ, బొడ్డుపల్లి శ్వేత, నల్ల ఇంద్రమ్మ, కావలి చంద్రమ్మ, ఉడుత లింగమ్మ, దేప వసంత, తదితరులు ఉన్నారు అనంతరం మహిళా సమాఖ్య దేవరకొండ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# ఆశాలను కార్మికులుగా గుర్తించి వేతనాలు పెంచాలి



నార్పల ( జనం రిపోర్టర్ ) : ఆశాలను కార్మికులుగా గుర్తించి వేతనాలు పెంచాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం 20వ తేదీ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె నోటీసును మంగళవారం బీ.పప్పూరు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ హాజిర కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగమణి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి. రామాంజనేయులు మాట్లాడుతూ ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన ఒప్పంద జీవోలను విడుదల చేయాలని కోరారు. నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించాలని పలు రకాల డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక ప్రభుత్వాల సంఘాల పిలుపు మేరకు మే 26న జరుగుతున్న దేశవ్యాప్తంగా సమ్మెలో ఆశ వర్కర్స్ అందరూ పాల్గొంటారని తెలియజేశారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వంగ సంస్థలను పరిరక్షించాలని, గత 20 సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి, కార్మికులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. విధినిర్వహణలో ప్రమాదవశాత్తు మరియు అనారోగ్యంతో ఆశ వర్కర్లు అర్ధాంతరంగా చనిపోతున్నారు కనుక ప్రభుత్వం ఆశ వర్కర్స్ కు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా ఏజెన్సీ లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశాలుగా మార్పు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లు సమస్యలను పరిష్కారం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మే 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలోఆశ వర్కర్లు పాల్గొనాలని యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ఆశా వర్కర్స్ ప్రభుత్వాన్ని చేస్తున్న డిమాండ్స్, లెటర్ కోడ్స్ రద్దు చేసి,కార్మిక చట్టాలను పటిష్ట పరచాలి. కార్మికులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలని, ఒప్పంద జీవోలు, చట్టబద్ధమైన సౌకర్యాలు, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, సంక్షేమ పథకాలు అమలు, ఆరోగ్య రంగానికి జీడీపీలో ఆరు శాతం నిధులు, 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మొదలగు డిమాండ్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగమణి, సి.ఐ.టి.యు.టి రామాంజనేయులు, రామ సుబ్బమ్మ, కృష్ణవేణి పద్మావతి,సునీత, అంజలికుమార్లి లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ శ్రామికులకు సత్వరమే పనిని కల్పించాలి



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు పని కల్పించాలని మంగళవారం మీడియా సమావేశంను నిర్వహించారు. నార్పల మండల కార్యదర్శులు సాకే గంగాధర్, పెద్ద పెద్దయ్య మాట్లాడుతూ! మండలం వ్యాప్తంగా 17 రెవిన్యూ పంచాయితీలుండగా, అందులో కొన్ని గ్రామ పంచాయితీలలో మాత్రమే ఉపాధి హామీ పనులు చేపట్టారని, మిగతా గ్రామాలలో రాజకీయ ఆధిపత్య పోరులో ఉపాధి హామీ పనులు కల్పించకపోవడం దారుణమని, పనులను కల్పించండి అని ఏకంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉపాధి హామీ శ్రామికులు మొరపెట్టుకొంటున్న పనులు కల్పించకపోవడం ఎంపీడీవో పై ఏవైనా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా? అన్న సందేహం వస్తున్నదని తెలిపారు. ఉపాధి హామీ పథకం ఎవరి దయాదాక్షణాలతో వచ్చిన పథకం కాదని, 2025లో అప్పటి వామపక్ష పార్టీ ల నాయకులు పోరాట ఫలితముతో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి మన నార్పల మండలంలోని బండ్లపల్లి గ్రామం నందు అధికారికంగా ఉపాధి హామీ చట్టాన్ని ప్రారంభించారని తెలిపారు. పథకాన్ని ప్రారంభించిన మండలంలోని ఉపాధి హామీ పనులకు పోతాము, మాకు పనులు కల్పించండి అని ఉపాధి కూలీలు ఏకంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద పనుల కోసం నిరసనలు చేపట్టిన పనులు కల్పించకపోవడం ఎంతవరకు సబబు అని పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఎమ్మెల్యే వారి అనుచరులకు ఇవ్వడం కోసం రాజకీయ ఆధిపత్యంలో భాగంగా కొన్ని గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఏర్పాటు చేయనందున పనులు కల్పించలేదని గ్రామాలలో శ్రామికులు వాపోతున్నారని తెలిపారు. సత్వరమే ఎంపీడీవో రాజకీయ ఒత్తిళ్లు పక్కనపెట్టి మానవీయ కోణంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేని గ్రామాలలో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లు ఏర్పాటు చేసి పని అడిగిన ప్రతి ఉపాధి కూలీకి పని కల్పించాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, అనుబంధ సంఘమైన ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో ఉపాధి కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర, సహాయ కార్యదర్శి చాపల రామాంజి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర, నారాయణప్ప, సూరి తదితరులు పాల్గొన్నారు

# బీసీ మహిళల పేరిట కూటమి దోపిడి !




నార్పల ( జనం రిపోర్టర్ ) : బీసీ మహిళల పేరుతో కూటమి ప్రభుత్వం దోపిడీకి తెరలేపిందని వైఎస్ఆర్సిపి శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కురాకుల చిన్నికృష్ణ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ చంద్రకళ కి వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. రాష్ట్రంలో లక్ష మంది బీసీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, శిక్షణ కోసం ప్రభుత్వం రూ. 245 కోట్లు కేటాయించి, కూటమి పార్టీ అనుకూల కాంట్రాక్టర్ల ద్వారా భారీ దోపిడీకి పన్నాగం పన్నుతోందని ఆరోపించారు. ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం రూ. 27 వేలు కేటాయించిందని, ఇందులో కుట్టు మిషన్ రూ. 4,300లు కాగా, శిక్షణనిచ్చిన అవుట్సోర్సింగ్ వారికి రూ. 3 వేలు కేటాయించిందన్నారు. ఈ లెక్క ప్రకారం రూ. 7,300లు వాస్తవ ఖర్చు అవుతున్నప్పటికి, మిగిలిన సొమ్మును దోచుకొని పంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పి, ఇప్పటికీ కేవలం 50 నియోజకవర్గాలలో మాత్రమే అరకొరగా ఏర్పాటు చేశారన్నారు. శిక్షణ కేంద్రాలలో శిక్షకులు లేరు, శిక్షణ పేరుతో సంబంధిత కాంట్రాక్టర్ దోచుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. ప్రైవేటు భవనంలో శిక్షణ ఇస్తున్నామని చెప్పి ప్రభుత్వ భవనాలలో శిక్షణను నడిపిస్తున్నారని, ప్రజాధనాన్ని కాపాడటానికి వైఎస్ఆర్సిపి బీసీ సెల్ విభాగం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కురాకుల చిన్ని కృష్ణ, మండల వైస్ ఎంపీపీ నాగ మల్లయ్య, కార్యకర్తలు నరేష్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ పై అవగాహన కల్పించాలి.... యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని...



రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:మే 06. ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ పై అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని అన్నారు.మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జడ్పీ సీఈఓ నరేందర్ లతోలి కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ, అక్టోబర్ 31, 2023 నాటికి జారీ చేసిన సదరం సర్టిఫికెట్లకు యూ.డి.ఐ.డి కార్డు నెంబర్ జనరేట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశామని అన్నారు. దివ్యాంగులకు ఎవరికైనా యూ.డి.ఐ.డి నెంబర్ లేని పక్షంలో ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ ద్వారా యూ.డి.ఐ.డి పోర్టల్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు. నవంబర్ 1, 2023 కంటే ముందు సదరం సర్టిఫికెట్ ఉండి, యూ.డి.ఐ.డి కార్డు లేని దివ్యాంగులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదిస్తే జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు యు డి ఐ డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు.గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి



ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు.యు డి ఐ డి కార్డుల జారీ, వాటి వినియోగం పట్ల దివ్యాంగులకు ఉన్న వివిధ సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, భవిత సెంటర్ నిర్వాహకులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గూగూడు కుల్లాయిస్వామి బ్రహ్మోత్సవాలు ఎప్పుడంటే?



నార్పల (జనం రిపోర్టర్) : మండలం కేంద్రంలోని గూగూడులో కుల్లాయస్వామి బ్రహ్మోత్సవాలు జూన్ 27న ప్రారంభమవుతాయని, బ్రహ్మోత్సవాలు 11 రోజులు ఉంటాయని మంగళవారం పత్రిక ప్రకటనలో ఈవో శోభ తెలిపారు. జూన్ 27న స్వామివారి ప్రథమ దర్శనం, జూలై 4న కుల్లాయస్వామి చిన్న సరిగెత్తు, 6న పెద్ద సరిగెత్తు, 7న స్వామి వారి జలధి కార్యక్రమం ఉంటుందని చెప్పారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కమిటీ సమావేశం త్వరలో జిల్లా అధికారుల సమక్షంలో వుంటుందని, భక్తులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

## పొన్నూరు సివిల్ కోర్టును పరిశీలించిన జిల్లా జడ్జి..



పొన్నూరు మే 6. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని సివిల్ కోర్టును మంగళవారం జిల్లా జడ్జి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించారు.సివిల్ కోర్టు భవనం శిథిలావస్థకు చేరటంతో నూతన భవనం నిర్మించేందుకు స్థలం ,భవనాన్ని పరిశీలించారు. స్థానిక జడ్జీ తోపాటు బార్ అసోసియేషన్ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త భవనం నిర్మించేందుకు ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్ ,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు,యువత పుస్తక పఠనం అలవర్చుకోవాలి
## తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద



కరీంనగర్, (జనం రిపోర్టర్) : విద్యార్థులు, యువతరం పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, తద్వారా జ్ఞానం పెంపొందుతుందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. రామడుగు మండలం వెధిర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతూ జీవితాన్ని చక్కగా మలుచుకునేందుకు పుస్తకం ఉపకరిస్తుందని అన్నారు. ఆడపిల్లలు, మహిళలకు ఎటువంటి ఆపద వచ్చినా కుటుంబ సభ్యురాలిగా సాయం చేస్తానని తెలిపారు. వెదిర సహా రామడుగు మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వివరించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పుస్తకాలు సమాజం పట్ల అవగాహనను, జ్ఞానాన్ని పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తక పఠనానికి ప్రత్యేక గదులు కేటాయిస్తున్నామని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని అందరూ అలవర్చుకోవాలని, చెడు దుష్పరిణామాలను పుస్తకపఠనంతో దూరం చేయవచ్చని అన్నారు. నిత్యం పుస్తక పఠనంతో విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.అనంతరం వెదిర గ్రామానికి చెందిన కోరుకొండ పల్లవి, ప్రణీతలు ఇంటర్ లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో వారిని సన్మానించారు. లైబ్రరీ ఏర్పాటు చేసిన కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణను సత్కరించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంఈఓ వేణు కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి, ప్రధానోపాధ్యాయులు రాజమౌళి పాల్గొన్నారు.కరళ విద్యార్థినికి అభినందనలు తొమ్మిదవ తరగతి చదువుతున్న కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణ సతీష్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. అందరికీ పుస్తకాలు అందాలన్న ఆలోచనతో చిన్న వయసులోనే ఇప్పటికి వివిధ ప్రాంతాల్లో 21 లైబ్రరీలు ఏర్పాటు చేశారని, 22వ లైబ్రరీని వెదిర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## శ్రీ జయలక్ష్మి మాత అమ్మవారి జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ..



పొన్నూరు మే 6 .జనం రిపోర్టర్:శ్రీ గణపతి అవధూత దత్త పీఠాధిపతి పరమ పూజ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతో శ్రీ జయలక్ష్మి మాత అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పొన్నూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్లోని తాటికొండ వెంకట శివరామ కృష్ణ షాపు వద్ద మజ్జిగ ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీమకుర్తి బాలనాగ వెంకట సుబ్రహ్మణ్యం, సుధారాణి రూప, శ్రీ దుర్గా నాగ వెంకట సాయి సాయి చకిత్. కళాధర్ . శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బాపనపల్లి ప్రభాకర్ ,అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాటికొండ వెంకట శివరామకృష్ణ, గుండా హరీష్ ,భవిరిశెట్టి వెంకటేశ్వర్లు ,షణ్ముఖ శ్రీనివాస్ ,హేమచంద్ర ,బాబూజీ తదితర లు పాల్గొన్నారు. 100 లీటర్ల మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వామివారి అనుగ్రహం కలగాలని జై గురుదత్త శ్రీ గురుదత్త పొన్నూరు కమిటీ సభ్యులు కోరారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు కవి మండే సుబ్రహ్మణ్యం కు ఆహ్వానం..




పొన్నూరు మే 6 .జనం రిపోర్టర్:ప్రముఖ ప్రఖ్యాత ఐ. ఎస్ .ఓ గుర్తింపు పొందిన ప్రపంచ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈనెల మే 10 ,11 తేదీలలో ఏలూరు జిల్లా ఏలూరు పట్టణంలోని మహాలక్ష్మి గోపయ్య కళ్యాణ మండపం సెంట్రల్ హాల్ నందు అంతర్జాతీయ చైర్మన్ గుర్రం జాషువా, కుసుమ ధర్మన్న ,ప్రభుత్వ కళా రత్న అవార్డు గ్రహీత కత్తిమండ ప్రతాప్ జాతీయ అధ్యక్షులు ఈశ్వరి భూషణం ఆధ్వర్యంలో నాన్ స్టాప్ గా రెండు రోజులపాటు జరిగే ప్రపంచ తెలుగు సాహిత్య సంబరాల పట్టాభిషేక మహోత్సవాలకు బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం, బోడపాడు గ్రామానికి చెందిన తెలుగు తేజం అవార్డు గ్రహీత ఇటీవల తమిళనాడులోని మద్రాస్ యూనివర్సిటీలో తెలుగు చట్టా చాటి ఉగాది పురస్కారం అనుకున్న వివిధ సాహితీ సంస్థల ద్వారా పలు అవార్డులు అందుకున్న ప్రముఖ ఉత్తమ కవి మండే సుబ్రహ్మణ్యం కు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా గొప్పదనాన్ని చాటి అవకాశం మరొకసారి వచ్చినందుకు తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. ఆహ్వానం అందుకున్న కవి మండే సుబ్రహ్మణ్యం పలువురు కవులు అభినందించారు.

## సుందరగిరిలో పిడుగుపడి ఆవు మృతి...
## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలంటున్న తోటి రైతులు..



చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన జీల రాజు అనే యువ రైతుకు చెందిన ఆవుపై సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షంలో పిడుగు పడి మృతిచెందినట్లు బాధిత రైతు కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.ఈ సందర్భంగా రైతు రాజు మాట్లాడుతూ వ్యవసాయ పొలం వద్ద గల గుడిసెలో కట్టేసిన దాదాపు 50వేల రూపాయల విలువ చేసే ఆవుపై పిడుగు పడి మృతి




చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని రాజు కోరుతున్నాడు.ఆవు మృతి చెందిన విషయాన్ని పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ దృష్టికి తీసుకువెళ్లినట్లు రాజు పేర్కొన్నారు.అధైర్యపడోద్దని ప్రభుత్వం తరఫున ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నాడు.

## ట్రాక్టర్ డ్రైవర్లు జర జాగ్రత్త... ఎస్సై సురేష్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అమరచింత ఎస్సై సురేష్ అన్నారు. ఇటీవల జరుగుతున్న ట్రాక్టర్ ప్రమాదాలపై మంగళవారం అమరచింత పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాక్టర్ డ్రైవర్లకు యజమానులకు ఎస్ఐ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లను ట్రాక్టర్ యజమానులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ రేవల్లి వేపనగండ్ల అమరచింత మండలాల్లో ఒకేరోజు ట్రాక్టర్ కిందపడి చిన్నారులు మృతి చెందిన సంఘటనను వారికి గుర్తు చేశారు. ముఖ్యంగా డ్రైవర్లు ఇరుపక్కల ఎవరిని కూర్చోబెట్టుకోరాదని సూచించారు. చిన్నపిల్లలు కూర్చోబెట్టుకోవడం వల్ల వారు అదుపు తప్పి ట్రాక్టర్ కిందపడి చనిపోతున్నారని ఇది ఎంతవరకు క్షేమకరం కాదని సూచించారు. రోడ్లపై వెళ్లేటప్పుడు అతి వేగంగా వెళ్లటం వల్ల ట్రాక్టర్లు అదుపుతప్పే ప్రమాదం ఉందన్నారు దీనివల్ల డ్రైవర్ కు ప్రమాదం పొంచి ఉందన్నారు. ఒకరు మరణించడం పట్ల ఇంట్లో పెద్ద దిక్కున కోల్పోతారని ఇది గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఇకనుంచి జాగ్రత్త వహించాలని రోడ్డుమీదికి ట్రాక్టర్ వచ్చినప్పుడు సంబంధిత పత్రాలను తమ దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ క్షణమైనా ట్రాక్టర్లను తనిఖీ చేస్తామని అప్పుడు జిరాక్స్ పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాలకిష్టయ్య, సిబ్బంది అబ్దుల్ కలాం, రాములు నాగరాజు, చందు పాల్గొన్నారు.

## భద్రతపై విద్యుత్ అధికారులకు అవగాహన సదస్సు
## గుండి సబ్ డివిజన్ పరిధిలో నిర్వహణ



రామడుగు,(జనం రిపోర్టర్) : రామడుగు మండలం గుండి సబ్ డివిజన్ పరిధిలో మంగళవారం రోజున విద్యుత్ అధికారి సత్యనారాయణ రెడ్డి,అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అధ్యక్షతన విద్యుత్ భద్రత సూత్రాలు,భద్రతపై ప్రతిజ్ఞ,పరికరాల ఉపయోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మేక రమేష్ బాబు సూపర్డెంట్ ఇంజనీర్ కరీంనగర్,ఎం.తిరుపతి డివిజనల్ ఇంజనీరు కరీంనగర్ రూరల్ హాజరయ్యారు.కార్యక్రమం లో రామడుగు,చొప్పదండి,గంగాధర మండలాలకు సంబంధించిన విద్యుత్ ఉద్యోగులు, అన్ని మండలాల యొక్క ఏఈలు,సబ్ ఇంజనీర్లు,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



రామడుగు,(జనం రిపోర్టర్) : రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయానికి పులి లత– ఆంజనేయులు గౌడ్ ఒక లక్ష 116 రూపాయల విరాళం అందించారు. అదేవిధంగా రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి సంబంధించిన సింహద్వారా తలుపులకి అదనంగా అయ్యే మరో లక్ష రూపాయలని కూడా మేమే భరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు కుల సంఘ సభ్యులు కూడా హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, డైరెక్టర్లతోపాటు పలువురు గ్రామస్తులు కుల సంఘం నాయకులు పాల్గొన్నారు..

## : స్నేహితునికి ఆర్థిక చేయూత

నందలూరు, మే 6,జనం రిపోర్టర్ : మండలనికి చెందిన చిన్ననాటి స్నేహితుడు వెంకట రమణ కు గుండె జబ్బు అని తెలియడంతో చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించారు.వివరాల్లోకెళ్తే స్థానిక బస్టాండ్ లో వెంకటరమణ నాయి బ్రాహ్మణ వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నారు, ఇటీవల అతనికి గుండె నొప్పి రావడంతో గుండె కి స్టన్స్ వేశారు, విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు వైయస్సార్సీపి మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లె మాధవి, ఉపాధ్యాయుడు అల్లం అశోక్ కుమార్, రైల్వే ఉద్యోగి బోనాసి నరసింహులు, శ్రీధర్ ,ఆనాల నరసమ్మ, నాగ సుబ్బయ్య, గులాం, కట్టా సుబ్బన్న, తదితర స్నేహితులు కలిసి 50 వేల రూపాయలు అతని ఆరోగ్య, కుటుంబ పోషణ అవసరానికి అందజేశారు, కష్టంలో ఉన్న స్నేహితుడికి ఆర్థిక సహాయాన్ని అందజేయడం పట్ల బాధితుడు వెంకటరమణ సంతోషం వ్యక్తం చేశారు.

## ఎన్ హెచ్ 16ఇ హైవే రోడ్లపై
## పశువుల సంచారం అధికం. వాహనదారులు తస్మా జాగ్రత్త



రాజవొమ్మంగి మే 6జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం చెరువుకొమ్ముపాలెం సచివాలయం పరిధిలో జాతీయ రహదారి 516ఇ పై మంగళవారం సాయంత్రం సమయంలో లాగరాయి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గుమ్మడి అప్పలరాజు అడ్డతీగల విధుల నిమిత్తం పాఠశాలకు తన ద్విచక్ర వాహనం పై పయనిస్తున్న సమయంలో అదుపుతప్పి రహదారిపై సంచరిస్తున గేదెను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు.చేరువలో ఉన్న బాటసారులు 108 వాహనానికి ఫోన్ చేయగా అందుబాటులో లేకపోవడంతో అదే సమయంలో రాజవొమ్మంగి వెళ్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు మంచిమనసుతో తన వాహనంలో క్షత గాత్రుడను ఎక్కించుకొని జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.వైద్యులు నాగార్జున ప్రథమ చికిత్స అందించి కాకినాడ జీజీహెచ్ కు అంబులెన్స్ సహాయంతో తరలించారు.రాజవొమ్మంగి మండలంలోని ఎన్ హెచ్ 16ఇ హైవే రోడ్లపై పశువుల సంచారం అధికంగా ఉండటంవల్ల తరచూ అనేక మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు వాహనదారులు హైవే పై బండి నడిపేటప్పుడు జాగ్రత్తలు వహించాలని స్థానికులు కోరుతున్నారు

## 50వ వార్డు సాయిరాం నగర్ లో ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని తహసీల్దార్ కు వినతి అందజేసిన సనపల వరప్రసాద్



మాధవధాంజనం రిపోర్టర్ : జీవీఎంసీ 50వ వార్డు సాయిరాం నగర్ లో ఉన్న ప్రజలకు ఇల్లపట్టాలు మంజూరు చేయాలని 50వ టిడిపి అధ్యక్షులు సనపల వరప్రసాద్ గోపాలపట్నం తహసీల్దార్ రమేష్ ను కలిసి వినతి అందజేశారు. సాయిరాం నగర్ కొండవాలు ప్రాంతంలో సుమారు 40 సంవత్సరాలు పైగా ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, అక్కడ నివసిస్తున్న ఇండ్లకు ఇంటి పన్ను, కరెంటు బిల్లు కడుతూ జీవనం సాగిస్తున్నారని వినతిలో పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని నివసిస్తున్న ప్రజలకు బ్యాంకు రుణాల కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంపై స్పందించి తక్షణమే వారికి ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సాయిరాం నగర్ అధ్యక్షులు రామారావు,టిడిపి నాయకులు కుర్మారావు తదితరులు పాల్గొన్నారు.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com